RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 54 మంగళవారం 07 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ తేదీ ఖరారు చేసిన ఎన్నికల సంఘం



- నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ , నవంబర్ 14న ఓట్ల లెక్కింపు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ తేదీ ఖరారు చేసిన ఎన్నికల సంఘం
- జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- 13న ఉపఎన్నిక నోటిఫికేషన్, 21 వరకు నామినేషన్ గడువు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,92,669 ఓటర్లు
- ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ.సుధర్శన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 21 నామినేషన్ల దాఖలుకు

- మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన ఫార్మా కంపెనీ ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం

- ఫార్మా రంగంలో దిగ్గజ సంస్థ ఎలి లిల్లీ తన కార్యకలాపాల విస్తరణలో తెలంగాణలో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి
- ఎలి లిల్లీ అండ్‌కో ప్రెసిడెంట్ , సంస్థ ఇండియా ప్రెసిడెంట్‌తో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు
- హైదరాబాద్ కేంద్రంగా మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ
- సుమారు రూ. 9000 కోట్లు భారీ మొత్తాన్ని వెచ్చించనున్న ఎలి లిల్లీ కంపెనీ
- చర్చల అనంతరం విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన
- సంస్థ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై సంస్థను ముఖ్యమంత్రి ప్రశంసించారు



ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలి లిల్లీ అండ్‌కో ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్నెలో టూకర్‌తో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు .ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ మాన్యుఫాక్షరింగ్ రంగంలో కార్యకలాపాలను హైదరాబాద్ కేంద్రంగా విస్తరించనున్నట్టు ప్రకటించింది. అందుకోసం ఒక బిలియన్ డాలర్ల

- మిగతా 2 లో

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి



- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ
- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
- 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం

## బిహార్‌లో మోగిన ఎన్నికల నగారా

- రెండు దశల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- నవంబర్ 14న ఓట్ల లెక్కింపు
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు
- 14 లక్షల కొత్త ఓటర్లు సహా 7.43 కోట్ల ఓటర్లు ఉన్నట్లు వెల్లడి
- తుది జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు ఇచ్చామన్న ఈసీ
- తొలి దశ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 10న, రెండో దశ ఎన్నికల నోటిఫికేషన్ 13వ తేదీన రానుంది
- తొలిదశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ 17 కాగా, రెండో దశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 20



బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వచ్చే నెల 6, 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపిన ఈసీ ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు వివరించింది. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వివరించారు. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ కేటాయించామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న తొలి విడత నోటిఫికేషన్, 13న రెండో విడత నోటిఫికేషన్

- మిగతా 2 లో

## భారత నేవీలోకి కొత్త యుద్ధ నౌక



- విశాఖలో 'ఆండ్రోత్' నౌక జాతికి అంకితం
- భారత నౌకాదళం స్వదేశీకరణలో మరో మెట్టు
- లక్షద్వీప్ ద్వీప సమూహంలోని ఓ ద్వీపం పేరు ఈ నౌకకు
- కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ నౌకను నిర్మించింది
- స్వదేశీకరణ దిశగా ఇది భారత నౌకాదళానికి ఒక కీలక ముందడుగు

భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో మరో మైలురాయిని అధిగమించింది. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం భారత నౌకాదళానికి చెందిన రెండో యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ నౌక 'ఆండ్రోత్'ను వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధర్కర్ జాతికి అంకితం చేశారు. సముద్రంలో శత్రు జలాంతర్గాముల భద్రతాపరమైన కార్యకలాపాలను అడ్డుకునే లక్ష్యంతో ఈ నూతన నౌకను రూపొందించారు.ఆండ్రోత్ అనే పేరును లక్షద్వీప్ ద్వీప సమూహంలోని ఒక ద్వీపం నుంచి ఎంపిక చేశారు. ఈ నౌకను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించింది.ఇటీవలి

- మిగతా 2 లో

## ఎంజీఆర్ విగ్రహం ధ్వంసం.. తమిళనాడులో కలకలం



- మదురై జిల్లా అవనియాపురంలో ఎంజీఆర్ విగ్రహం ధ్వంసం
- పీఠం నుంచి విగ్రహాన్ని పెకిలించి పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు
- ఘటనపై అన్నాడీఎంకే శ్రేణుల తీవ్ర నిరసన, ఆందోళన
- ఇది పిరికిపందల చర్యంటూ మండిపడ్డ పళనిస్వామి
- కేసు నమోదు చేసిన పోలీసులు

## బెంగళూరులో పవన్ కళ్యాణ్ కు ఘనస్వాగతం



- కర్ణాటక పర్యటనకు వెళ్లిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జస్టిస్ గోపాల గౌడ అమృత మహోత్సవంలో పాల్గొనేందుకు రాక
- బెంగళూరు హెచ్‌ఏఎల్ విమానాశ్రయానికి చేరుకున్న పవన్
- పవన్‌కు స్వయంగా స్వాగతం పలికిన జస్టిస్ గోపాల గౌడ
- ఆహ్వానం పలికిన వారిలో కోలార్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్

## విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణాలు

- విదేశాల్లో చదవాలనుకునేవారికి శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు
- విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణాలు అందించేందుకు కొత్త పథకం
- ప్రభుత్వమే గ్యారంటీ.. 14 ఏళ్లలో చెల్లించే వెసులుబాటు
- రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాలని నిర్ణయం
- 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత సంక్షేమ శాఖలకే
- కులవృత్తుల ఆధునికీకరణకు పెద్దపీట.. ఆధునిక పనిముట్లు పంపిణీ
- గత సర్కారు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1700 కోట్లు



విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే రాష్ట్ర విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనే కలను నిజం చేసేందుకు, పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు అందించే సరికొత్త పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఎంతమంది విద్యార్థులైనా, ఎలాంటి పరిమితులు లేకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. దేశంలోని ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమ శాఖలపై మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, ఫరూఖ్, సవిత, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశీ విద్యా రుణాలకు 4 శాతం వడ్డీకే బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చూడాలని, దానికి ప్రభుత్వమే గ్యారంటీగా ఉంటుందని హామీ

- మిగతా 2 లో

## విశాఖ ఉక్కు గాడినపడుతోంది



- బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాం: సీఎం చంద్రబాబు
- ఏడాదిలోనే భారీగా పుంజుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి
- 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన కెపాసిటీ వినియోగం
- కేంద్రం ఇచ్చిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే ఈ ప్రగతి
- స్టీల్ ప్లాంట్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- త్వరలో 92.5 శాతం ఉత్పత్తి సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- ప్లాంట్ పురోగతిపై ప్రతి నెలా సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశం

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, మనుగడ కోసం పోరాడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం మళ్లీ ప్రగతి పథంలోకి దూసుకెళు తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

- మిగతా 2 లో

# సంపాదకీయం

## అష్టపదుల ఐరాస



'మానవాళి చరిత్రలో మున్నెన్నడు లేని రీతిలో మనం ఒక ఉమ్మడి భవితవ్యం ముంగిట ఉన్నాం. మనం కలిసికట్టుగా ఉంటేనే దాన్ని శ్రేయోదాయకంగా చేసుకోగలుగుతాం. ఇందుకు తోడ్పడేందుకే మనకు ఐక్యరాజ్యసమితి ఉన్నది' అని కోఫీ అన్నన్ పాతిక సంవత్సరాల క్రితం ఉద్ఘాటించారు. ఐరాస 80వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న తరుణంలో ఆ ప్రపంచ సంస్థ ఏడవ ప్రధాన కార్యదర్శి మాటలు విశేష ప్రాసంగికత సంతరించుకున్నాయి. అతి భీకరమైన, అత్యంత వినాశనకరమైన ద్వితీయ ప్రపంచ యుద్ధం (1939%-%45)తో కుదేలయిపోయిన దేశాలు శాంతి, శ్రేయస్సులకై అలమటిస్తున్న సమయంలో అమెరికా నేతృత్వంలో విజ్ఞులు, విద్వత్‌పరులు, రాజనీతిజ్ఞుల దార్శనికతతో ఐక్యరాజ్య సమితి ఉనికిలోకి వచ్చింది. ఎనిమిది దశాబ్దాల ప్రస్థానంలో ప్రపంచ శాంతికి ఇతోధికంగా తోడ్పడడంతో పాటు, యుద్ధ బీభత్సాలు, ప్రాకృతిక విపత్తుల బాధితులకు మానవతాపూర్వక సహాయచర్యలు చేపట్టడంలోను మానవ ఆరోగ్యాన్ని హరించివేస్తున్న అంటువ్యాధులు, ప్రాణాంతక రోగాల నిరోధానికి, పర్యావరణ సమతుల్యత, మానవహక్కుల పరిరక్షణకు, సాంకేతికతల ఆదాన ప్రదానాలకు ఐరాస సార్థకమైన కృషి చేసింది. ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటైన దాని అనుబంధ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా వందలాది కోట్ల ప్రజలకు ప్రాణరక్షకాలుగా ఉన్నాయి. మానవాళి భవిష్యత్తుకు ఒక ఆశాజ్యోతిగాప్రభవించిన ఈ సంస్థ ఇప్పుడు కాలం పదఘట్టనల కింద నలిగిపోతోంది. 21 వ శతాబ్ది ప్రపంచ పరిస్థితులకు ఐరాస వ్యవస్థ ముఖ్యంగా భద్రతామండలి అనుగుణంగా లేకపోవడం, గాజా, ఉక్రెయిన్ యుద్ధాలు, సంస్థ వ్యవస్థాపక లక్ష్యాలను అగ్రరాజ్యాలు పూర్తిగా ఉపేక్షించడం మొదలైన ధోరణులతో అంతర్జాతీయ వ్యవహారాలలో ఐరాస ప్రభావశీలత, విశ్వసనీయత కోల్పోతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావంలో కీలక పాత్ర వహించి, దశాబ్దాల పాటు దాని ప్రభావశీలతకు ప్రధాన ఆలంబనగా ఉన్న అమెరికాయే ఇప్పుడు ఈ ప్రపంచ సంస్థ మనుగడ ఇక్కట్లకు కారణమవుతోంది. ఇరవవయో శతాబ్దిలో వివిధ దేశాలలో తలయెత్తిన ఉద్యమాలు సమస్త మానవాళి సంక్షేమాన్ని కాంక్షించాయి. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడుగా ఉన్న డోనాల్ట్ ట్రంప్ వైఖరి అందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రపంచ శ్రేయస్సుకు దోహదం చేసే దృక్పథాన్ని అమెరికా ఎందుకు అనుసరించాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. 2017లో తొలిసారి, 2025లో మలిసారి ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరాసకు అమెరికా అందించే ఆర్థిక సహాయాన్ని గణనీయంగా తగ్గించివేశారు. కీలక మైన ఐరాస ఏజెన్సీల నుంచి అమెరికాను ఉపసంహరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే అమెరికా విధానాలు ఐరాస మనుగడనే దెబ్బ తీస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితిని నివారించేందుకు ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఈ ఏడాది మార్చిలో 'యుఎన్ 80 ఇనీషియేటివ్'ను ప్రారంభించారు. ఐరాసను ఆధునికీకరించి దాని ప్రభావశీలత, కార్యాచరణ సామర్థ్యాన్ని ఇతోధికంగా పెంపొందించేందుకు ఉద్దేశించిన సమగ్ర సంస్కరణ ప్రయత్నమది. ఈ సంస్కరణ సంకల్పాలలో ప్రధానమైనది భద్రతా మండలి విస్తరణ. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా మండలి విస్తరణ జరగని పక్షంలో ఐరాస తన ఉపయుక్తతను కోల్పోయే ప్రమాదమున్నది. ఇటువంటి సంభావ్యతను సైతం అమెరికా లక్ష్య పెట్టడం లేదు. భారత్ ఈ పరిస్థితుల్లో మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని కోరుకోవడం మాత్రమే కాకుండా ఐరాసలో తన ప్రభావ ప్రాబల్యాలను పెంపొందించుకోవడం యుక్తంగా ఉంటుంది. సంపద్వంతమవుతున్న భారత్ తన ఆర్థిక వనరులను ఉదారంగా ఐరాసకు వినియోగించి ఆ ప్రపంచ సంస్థను నిలబెట్టడం ద్వారా భారతీయ నాగరికతా ఆదర్శం వసుధైవ కుటుంబకంను అనుష్ఠానించడం ద్వారా మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలి. ఐరాసను ఉనికిలోకి తీసుకురావడంలో నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రుమన్ బ్రిటిష్ కవి టెన్నిసన్ అభిలషించిన 'పార్లమెంట్ ఆఫ్ మ్యాన్' ఆదర్శం నుంచి స్ఫూర్తి పొందారని ప్రతీతి. ప్రస్తుత ఐరాస ఆ ఆదర్శానికి ప్రతిరూపంగా లేదు. తదుపరి ప్రధాన కార్యదర్శి నియామకంలో ఒక మహిళను, మరీ ముఖ్యంగా ఆఫ్రికన్ విదుషీమణి లేదా రాజనీతిజ్ఞురాలును ఎంపిక చేయడం 'మానవుని పార్లమెంటు' దిశగా మొదటి అడుగు కాగలదు.

## విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణాలు

**మొదటిపేజీ తరువాయి** - ఇచ్చారు. తీసుకున్న రుణాన్ని 14 ఏళ్లలో తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పిస్తామని తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని భావిస్తున్నారు.

**హాస్టళ్ల రూపురేఖలు మార్పు**

రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను పూర్తిస్థాయి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలన్నదే తన సంకల్పమని, హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం ద్వారా ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరిచి, ఏడాదిలోగా మరమ్మతులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురుకులాల్లో పరిశుభ్రతకు, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఏర్పాటు చేసి, విద్యుత్ బిల్లుల భారాన్ని



తగ్గించాలని సూచించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ. 1,700 కోట్లను విడుదల చేయకపోవడంతో, విద్యార్థులే రూ. 900 కోట్లు చెల్లించారని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇంకా కాలేజీ యాజమాన్యాలకు రూ. 800 కోట్లు బకాయిలు ఉన్నాయని వివరించారు.

**ఆర్థిక సాధికారతే లక్ష్యం**

సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యతను తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణ తీసుకురావడం ద్వారానే ఆయా వర్గాలు అధిక ఆదాయం పొందగలవని చెప్పారు. ఆదరణ-3 పథకం కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఉపయోగకరంగా ఉండాలన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మత్స్యకారులు సీవీడ్ వంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. నెల్లూరు, ఏలూరు, కర్నూలులో బీసీ భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## విశాఖ ఉక్కు గాడినపడుతోంది



**మొదటిపేజీ తరువాయి** - సమష్టి కృషితో కేవలం ఏడాది వ్యవధిలోనే ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం అద్భుతంగా మెరుగుపడిందని తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో కేవలం 25 శాతంగా ఉన్న కెపాసిటీ వినియోగం, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఏకంగా 79 శాతానికి చేరుకోవడం ప్లాంట్ పునరుజ్జీవానికి సంకేతంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అమరావతి సచివాలయంలో స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి, దానిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉంది. ఏడాది కాలంలో సాధించిన ఈ ప్రగతి ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని అన్నారు. ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, లాభాల బాట పట్టించాలంటే యాజమాన్యం, కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్రం రూ. 11,440 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ నిధులలో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో, వాటిని వినియోగించి ప్లాంట్‌ను తిరిగి గాడిన పెట్టే పనులు వేగవంతమయ్యాయి. కేంద్రం నుంచి అందిన ఆర్థిక చేయూతకు, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు అందిస్తున్న సహకారం తోడవడంతో ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని అధికారులు సీఎంకు వివరించారు. సాధించిన ప్రగతిని అభినందించిన ముఖ్యమంత్రి, భవిష్యత్ లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "ప్రస్తుతం 79 శాతానికి చేరిన ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడో త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతానికి తీసుకెళ్లాలి. దీని కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలి" అని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవం సంతరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్లాంట్ పనితీరు, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కఠినమైన విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను స్వయంగా స్టీల్ ప్లాంట్‌పై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా, ప్రతి నెలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) స్థాయిలో సమీక్ష జరిపి, పురోగతి నివేదికను తనకు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిహార్‌లో మోగిన ఎన్నికల నగారా

**మొదటిపేజీ తరువాయి** - వెలువడుతుందని చెప్పారు. 7 రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉపఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది. "బిహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరుగుతాయి. తొలి దశ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 10న, రెండో దశ ఎన్నికల నోటిఫికేషన్ 13వ తేదీన రానుంది. తొలిదశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ 17 కాగా, రెండో దశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 20. నామినేషన్ల పరిశీలన 18, 21 తేదీల్లో జరుగుతాయి. నామినేషన్ల ఉపసంహరణకు తొలి విడతకు చివరి తేదీ 20 అక్టోబర్, రెండో విడతకు 23 అక్టోబర్. తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న గురువారం జరగనుండగా, రెండో విడత 11 నవంబర్ మంగళవారం జరుగుతాయి. కౌంటింగ్ నవంబర్ 14న ఉంటుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ నవంబర్ 16 వరకు ముగుస్తుంది."

**జ్ఞానేశ్ కుమార్, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి**

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు- 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు- 2 ఉన్నాయి. బిహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు. బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22లోపు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్టు %జుజ% ఇంతకుముందు తెలిపింది. ప్రత్యేక ముమ్మర సవరణ-%వా×=%తో ఓటర్ల జాబితా 'శుద్ధీకరణ' జరిగిందని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను సమీక్షించేందుకు ఇప్పటికే సీఈసీ బృందం రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని




ఏర్పాటుచేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కూడిన మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధం కూడా ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమల మధ్యే ప్రధానంగా పోటీ ఉండనుంది. బిహార్‌లోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన ఫార్మా కంపెనీ ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం

**మొదటిపేజీ తరువాయి** - సుమారు రూ. 9000 కోట్లు భారీ మొత్తాన్ని వెచ్చించనుంది. ముఖ్యమంత్రితో చర్చల అనంతరం ఎలీ లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు తెలియజేసింది. సంస్థ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంస్థను ప్రశంసించారు. తెలంగాణపై విశ్వాసం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా ప్రఖ్యాతి గడించిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరాగాంధీ ఐడీపీఎల్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంతో ఫార్మా రంగం విస్తరించిందని గుర్తుచేశారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో దేశంలో 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని



చెప్పారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు. ఎలి లిల్లీ హైదరాబాద్ నుంచి వాణిజ్య కార్యకలాపాల విస్తరణతో రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలకు అవకాశం ఏర్పడుతుంది. అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలో గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ఎలి లిల్లీ వాణిజ్య విస్తరణతో తెలంగాణలో ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## బెంగళూరులో పవన్ కల్యాణ్ కు ఘనస్వాగతం

**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటక పర్యటనలో భాగంగా బెంగళూరు చేరుకున్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ నిర్వహిస్తున్న అమృత మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు బెంగళూరులోని హెచ్‌ఏఎల్ విమానాశ్రయంలో ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించిన జస్టిస్ గోపాల గౌడ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఆయనతో పాటు కోలార్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం. మల్లేశ్ బాబు, కర్ణాటక శాసనసభ మాజీ ఉప సభాపతి ఎం. కృష్ణా రెడ్డి కూడా ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. వీరితో పాటు అనితా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. యుధిష్ఠర, లియో క్లబ్ ఆఫ్ మార్గ అధ్యక్షుడు నవీన్ జి కృష్ణ తదితరులు పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణి పట్టణంలో జస్టిస్ వి. గోపాల గౌడ అమృత మహోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ వేడుకల్లో పాల్గొనేందుకే పవన్ కల్యాణ్ బెంగళూరు వచ్చారు. విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా చింతామణిలో జరిగే కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.ం

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** - తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## భారత నేవీలోకి కొత్త యుద్ధ నౌక



**మొదటిపేజీ తరువాయి** - కాలంలో భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌకలైన అర్నాలా, నిస్తార్, ఉదయగిరి, నీలగిరి ప్రవేశించగా, తాజాగా ఆండ్రోత్ కూడా చేరడంతో సముద్ర భద్రతలో భారత నౌకాదళం మరింత బలోపేతం అవుతోంది. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధర్కర్ మాట్లాడుతూ, "స్వదేశీకరణ దిశగా ఇది భారత నౌకాదళానికి ఒక కీలక ముందడుగు. దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది," అని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ తేదీ ఖరారు చేసిన ఎన్నికల సంఘం



**మొదటిపేజీ తరువాయి** - ఆఖరు తేదీ. ఈ నెల 22న నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 24 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. వచ్చే నెల 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. బీఆర్?ఎస్? ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది.

**అన్ని ఏర్పాట్లు చేశాం :** ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించనున్నామని, అవసరమైన యంత్రాలు ఇప్పటికే పరీక్షించి సిద్ధం చేశామని, పోలింగ్ సాఫీగా జరిగేందుకు అన్ని సాంకేతిక, భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ప్యాన్ కార్డు, పెన్షన్ పత్రం వంటి గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చిందని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమకు ఉన్న క్రిమినల్ నేపథ్య వివరాలను పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రకటించడం తప్పనిసరి అని కమిషన్ స్పష్టం చేసింది.

**కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు :** హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వెంటనే పోస్టర్లు, బ్యానర్లను తొలగిస్తామని, కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరుగుతుందని, నవంబర్ 14న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. కొత్తగా ఓట్ల నమోదుకు ఇంకా 10 రోజుల సమయం ఉందని వివరించారు.

## ఎంజీఆర్ విగ్రహం ధ్వంసం.. తమిళనాడులో కలకలం

**మొదటిపేజీ తరువాయి** - తమిళనాడులో దివంగత మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపింది. మదురై జిల్లా తిరుప్పరంకుండ్రం నియోజకవర్గంలోని అవనియాపురంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దుశ్చర్యపై



అన్నాడీఎంకే శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే, అవనియాపురంలోని ప్రఖ్యాత జల్లికట్టు మైదానం సమీపంలో ఉన్న 3.5 అడుగుల ఎంజీఆర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పీఠం నుంచి పెకిలించి కింద పడేశారు. ఈ ఉదయం దీనిని గమనించిన స్థానికులు వెంటనే అన్నాడీఎంకే నేతలకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం కార్యకర్తలు కిందపడి ఉన్న విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో నిలబెట్టారు. ఈ సంఘటనపై పార్టీ జిల్లా నాయకులు అవనియాపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తీవ్రంగా స్పందించారు. ఎంజీఆర్ కీర్తిని, ఆయన సిద్ధాంతాలను రాజకీయంగా ఎదుర్కోలేని వాళ్లే ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. నిందితులను తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 07-10 - 2025

# స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...

- సంక్షేమం,అభివృద్ధి కాంక్షించి చేరుతున్నట్లు వెల్లడి.
- కాంగ్రెస్ పార్టీ,ప్రణవ్ నాయకత్వమే మాకు ప్రాధాన్యం.
- వీణవంక మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్థాం..





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 06 :** స్థానిక సంస్థల నోటిఫికేషన్ దగ్గరికొస్తున్న కొద్దీ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తుంది.ఓ వైపు ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేస్తూనే,క్యాడర్ లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామం నుండి బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు,రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు అందిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సాగరం గ్రామ ఎంపీటీసీ బరిలో యువజన కాంగ్రెస్ నాయకుడు తీగల నాగరాజ్



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ సేన న్యూస్:** జఫర్గడ్ మండలం సాగరం గ్రామం నుండి ఎంపీటీసీ బరిలో తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్ పోటీ చేయబోతున్నారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ "నేను 2012 నుంచి యువజన కాంగ్రెస్‌లో చురుకుగా పని చేస్తూ, రాహుల్ గాంధీ గారి ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి ప్రజల సేవలో కొనసాగుతున్నాను. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువత ముందుకు రావాలి. రాజకీయాల్లో ఆశల కోసం కాదు, సేవా ధృక్పథంతో యువత చేరాలి. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలనే ఉద్దేశ్యంతోనే నేను సాగరం ఎంపీటీసీ బరిలోకి వచ్చాను" అని తెలిపారు.అదేవిధంగా గ్రామ అభివృద్ధి, యువత సాధికారత, పారదర్శక పాలన కోసం కృషి చేస్తానని తీగల నాగరాజ్ నమ్మకంగా పేర్కొన్నారు. పార్టీ అవకాశం కల్పిస్తే భారీ మెజారిటీ తో గెలుపొంది సాగరం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రి సీతక్క కి వినతి పత్రం అందించిన నేతకాని రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న



**కొత్తగూడ & గంగారం తెలంగాణ సేన :** గంగారం జడ్పిటిసి టికెట్ మా సామాజిక వర్గానికి ఇవ్వాలని వినతి నేతకాని సామాజిక వర్గానికి జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలి మంత్రి సీతక్కగారికి వినతి పత్రం అందించిన నేతకాని. రాష్ట్ర.అధ్యక్షులు జాడి నరసన్న మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం గంగారం మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ ను నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని మంత్రి సీతక్క గారిని నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న వారి ప్రతినిధులు అందరూ కోరారు. గంగారం మండలంలో నేతకాని జనాభా అధికంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం అక్కడ జనరల్ రావడంతో తమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కు జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని వారు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జనగం లక్ష్మణ్, రాజం నరసయ్య, గోగు సునీల్, గాంధర్ల కృష్ణ . రత్నం గోనే రామచంద్రరావు.తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసుల చొరవ

ఎస్పీ డా. జి. జానకి షర్మిల అభినందన



**కడెం:అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్ :** కడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మాజీపేట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపట్టిన చర్యలను నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ అభినందించారు. ఇటీవల ధర్మాజీపేట మూలమలుపు వద్ద రహదారిపై చెట్లు ఏపుగా పెరగడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయిన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడెం పోలీసులు అప్రమత్తమయ్యారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, వారి సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. దీంతో వాహనదారులకు దృశ్యమానత మెరుగుపడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ... "రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. కడెం పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయం," అని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నిర్మల్‌లో జిల్లాస్థాయి బాక్సింగ్ జట్ల ఎంపిక

జోనల్ స్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక పూర్తి




**నిర్మల్ టౌన్ :అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడియం నందు జిల్లాస్థాయి బాక్సింగ్ (U-14 బాలురు & U-17 బాలురు, బాలికలు) జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది. ఎంపికైన ఈ క్రీడాకారులు త్వరలో జరగబోయే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ జోనల్ పోటీల ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టుకు క్రీడాకారుల తుది ఎంపిక జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎన్. సత్తయ్య (పీడీ), బాక్సింగ్ కోచ్ చందుల స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు, ఏ. రవీందర్ గౌడ్, ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ, నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నహక సమావేశంలో పాల్గొన్న విప్



**చందుర్తి, అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** చందుర్తి మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసి చందుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని మరోమారు నిరూపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు సోమవారం చందుర్తి మండల కేంద్రంలో పెరిక కమ్యూనిటి హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి

- లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు
- లియాఫీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది అక్టోబర్ 06:** ఎల్ఐసి ఏజెంట్లు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో లియాఫీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఇటీవల జరిగిన ఎల్ఐసి ఏజెంట్లు ఎన్నికల్లో గెలుపొందిన నాయకులందరూ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ... ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి లియాఫీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లియాఫీ పోరాట ఫలితంగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాలసీలపై జీఎస్టీ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు లియాఫీ పోరాటం చేస్తున్నదన్నారు. ఏజెంట్లు ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏజెంట్ల సమస్యల పై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, మీడియా ఆర్గనైజర్లుగా కుడుతాడి బాపురావు, పంజాల తిరుపతి, సత్యరాజ్, బత్తుల రాజలింగం, ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రెటరీలుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అడ్వైజర్లుగా, మహిళా విభాగం ఆర్గనైజర్ లుగా మాటికె స్వప్న, ఆకుల లలిత, ఇంద్రాదేవి, మల్లీశ్వరి, స్వరూప, మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కల్మషం లేని కాంగ్రెస్ వాది చల్ల నారాయణరెడ్డి

40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ..





**కొత్తగూడ తెలంగాణ సేన :** ఏజెన్సీ ప్రాంతం ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం సాదిరెడ్డిపల్లికి చెందిన "వ్యవసాయ రైతు " గ్రామీణ ఆదర్శ వైద్యులు చల్ల నారాయణరెడ్డి వారు ఉమ్మడి కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ కరుడు కట్టిన కార్యకర్తగా.. పార్టీ నాయకునిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. విప్లవ పార్టీలు ఇతర ప్రాంతీయ పార్టీలు మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు పెట్టారు ఎన్నో ఎత్తు పల్లాలు మరెన్నో అవమానాలు ఆర్థికంగా నష్టపోయిన కాంగ్రెస్ జెండా వదలేదు నక్సలైట్లు బెదిరింపులకు లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ లైవ్ దాటకుండా అధికారం ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను అండగా పార్టీ కోసం అహరహం శ్రమించారు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని పార్టీ నాయకునిగా ఎన్నికలలో పాల్గొని సహకార సంఘం డైరెక్టర్ గా చైర్మన్ గా గత ఉమ్మడి కొత్తగూడ గంగారం కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా రెండుసార్లు పోటీ చేశారు అప్పటి ఉన్న పరిస్థితులలో దీటుగా ఎదుర్కొన్నారు స్వల్ప మెజార్టీతో రెండుసార్లు ఓడిపోయారు. పార్టీ కోసం ఆర్థికంగా చాలా నష్టపోయారు కార్యకర్తలను అంటిపెట్టుకొని 1982 నుండి 2025 వరకు ఇప్పటికీ ఒక కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు క్రమశిక్షణ కలిగిన వారు మంత్రి సీతక్క కు నమ్మిన బంటు పార్టీ అధిష్టాన మేరకు తూచా తప్పకుండా అందరి ఆలోచన మేరకు ప్రతి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయుటలో అజరామారం ! ఇన్నాళ్లకు వచ్చిన ఈ సువర్ణ అవకాశం మంత్రి సీతక్క ఆశీస్సులతో గంగారం కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా చల్ల నారాయణరెడ్డి బరిలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి అభ్యర్థులనే నియమించాలి



**కొత్తగూడ తెలంగాణ సేన :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రకటించిన స్థానిక ఎలక్షన్ల రిజర్వేషన్ లో 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసులను రాజకీయం గ ఎదగకుండా ఉండాలానే దురుద్దేశం తో రాజ్యాంగ నిబంధనకు విరుదంగా జడ్పీటీసీ ఎంపీటీసీ లకు జనరల్ రిజర్వేషన్ కుట్రలో భాగమే అని, షెడ్యూల్ ప్రాంతంలో రాజకీయంగా ఉన్న అన్ని స్థానాలను ఆదివాసీలకె కేటాయించలని ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడ మండల కేంద్రంలో సమావేశం అయిన ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ భూభాగానికి అక్కడ స్థిర నివాసులైన ఆదివాసులకు ప్రత్యేక మైన చట్టాలు హక్కులను పొందుపరచడం జరిగింది. గిరిజనేతరులతో ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు,వనరులు, జీవన విధానం ప్రమాదకరంగా ఉంటుందని వలసలు నిషేధించాలని ఆదివాసుల భూములను కాపాడాలని అక్కడున్న ఆదివాసులను కాపాడాలని "1/59,1/70,LTR ( భూ బదలాయింపు నిషేధ చట్టం ) వడ్డీ వ్యాపార నిషేధ చట్టం 1960, పేసా-1996, అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006" లాంటి చట్టాలను భారత ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పరిపాలన విధానం పూర్తిగా ఆదివాసులతోనే జరగాలని వారికి పూర్తి హక్కులు ఉన్నాయని "పేసా 1996" చట్టం చెపుతుంటే ఈ ప్రభుత్వాలు ఏజెన్సీ చట్టాలను గౌరవించకుండా పరిగణంలోకి తీసుకోకుండా రాజకీయ రిజర్వేషన్ తీయడాన్ని ఆదివాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. కొత్తగూడ మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం జనాభాలో 90 శాతం ఆదివాసులు ఉన్నారు . భారత రాజ్యాంగం గుర్తించిన ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలు 100% అమలులో ఉన్నవి. అయినప్పటికీ కొత్తగూడ మండల జనాభా 24.050 అందులో ఆదివాసులు జనాభా 13.485 ఉన్నారు. BC ల జనాభా 7.510 ఉంది. ఆదివాసులకు కాదని జనరల్ రూల్ ఆఫ్ ల రిజర్వేషన్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతానికి బ్రతుకుతెరువు కోసం వలస వచ్చినటువంటి బీసీలకు రిజర్వేషన్లు కట్టబెట్టడాన్ని ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసి ప్రజాప్రతినిధులు రాజకీయ క్రీడలో భాగం కాకూడదని తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ఆదివాసీ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే లు తమ ప్రాంత లను కాపాడాలని. భారత రాజ్యాంగం ే గుర్తించిన 5 వ షెడ్యూల్ చట్టాలను హక్కులను పరిణలోకి తీసుకొని కొత్తగూడ జడ్పిటిసి స్థానం స్థిర నివాసులైన ఆదివాసులకు కేటాయించాలని రాజ్యాంగ బద్ధంగా నిర్మిత మైన ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. జనరల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం జడ్పిటిసి స్థానం గిరిజనేతరులకు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దీనివల్ల షెడ్యూల్ ప్రాంత చట్టాలు ఉల్లంఘన జరుగుతుంది.గిరిజనులు తీవ్రంగా నష్టపోతారు కావున స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో దనసరి రాజేష్, మోకాళ్ళ సుదీర్, పూనెం సందీప్ దొర , ఆగబోయిన ప్రశాంత్ ఈసం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక, గెలుపే లక్ష్యం

మంత్రి జూపల్లి

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**నిర్మల్ :అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్. :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం హైదరాబాద్‌లో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల ముఖ్య నేతలు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, జిల్లాల్లోని ముఖ్య నాయకులతో సంప్రదించి, ఏకాభిప్రాయంతో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ - అన్ని స్థానాలనూ కాంగ్రెస్ కైవసం చేసుకునే విధంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ప్రభుత్వ పథకాల ప్రచారంపై సూచనలు:**

ఎన్నికల ప్రచారం కోసం క్షేత్రస్థాయిలో నేతలు చేపట్టాల్సిన కార్యక్రమాలను, ప్రజలకు వివరించాల్సిన పథకాలు, అభివృద్ధి పనుల గురించి మంత్రి వివరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇప్పటినుంచే ప్రజల్లో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఆరు గ్యారంటీలు అమలుపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన నాయకులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి జూపల్లి కృష్ణారావు నేతలకు సూచించారు. ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గ, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అందోల్ వట్‌పల్లి మండలంలో అలయ్ బలయ్ కార్యక్రమంలో కాంగ్రెస్‌పై ఘాటుగా

- మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు
- సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టులపై పాదయాత్రకు శ్రీకారం
- రైతుల పక్షాన పోరాటం చేస్తామని హరీష్ రావు హామీ








**తెలంగాణ సేన న్యూస్:** ఆందోల్ నియోజకవర్గంలోని వట్‌పల్లి గ్రామంలో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ "నియోజకవర్గానికి లక్షా 20 వేల ఎకరాలకు నీళ్లు అందించేందుకు కేసీఆర్ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ ప్రాజెక్టులను కూడా బంద్ చేసింది. నా జహీరాబాద్‌లో నడుస్తా లేవు, నా ఆందోల్‌లో నడుస్తా లేవు, నారాయణఖేడ్‌లో నడుస్తా లేవు. త్వరలో చింతల ప్రభాకర్ అన్న, క్రాంతి కిరణ్, మాణిక్యరావు, భూపాల్ రెడ్డి, మంజుల అక్క కలిసి మాట్లాడి, సంగమేశ్వర - బసవేశ్వర ప్రాజెక్టులపై పాదయాత్రకు శ్రీకారం చుడతాం. కాంగ్రెస్ మెడలు వంచుతాం, ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రైతుల పక్షాన పోరాటం చేస్తాం" అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతల ప్రభాకర్ రెడ్డి, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ మంజుల జైపాల్ రెడ్డి, ప్రెస్ చైర్మన్ అల్లం నారాయణ, బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 07 - 10 - 2025

# అష్ట గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా సమాజ సేవకుడు లోలం మురళి



**ముధోల్:అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్ :** ?కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయంతో వణికిస్తున్న క్లిష్ట సమయంలో, తన ప్రాణాలను పణంగా పెట్టి సమాజ సేవలో ముందు నిలిచిన వ్యక్తి లోలం మురళి. నేడు ఆయన తన సేవను మరింత విస్తృతం చేసే లక్ష్యంతో అష్ట గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయనకు గ్రామస్తుల నుండి బలమైన మద్దతును అందిస్తున్నాయి.

**కరోనా యోధుడిగా అసమాన ధైర్యం**

కొన్ని సంవత్సరాల క్రితం కరోనా విజృంభణతో కుటుంబ సభ్యులే ఒకరికొకరు దూరంగా ఉన్న పరిస్థితుల్లో, లోలం మురళి ఎలాంటి భయం లేకుండా ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యులు వద్దని వారించినా, కనీస భద్రతా పరికరాలు లేకుండానే తన ప్రాణాలకు తెగించి పనిచేశారు. అష్ట గ్రామంలో సుమారు 30 మందికి పైగా కరోనా బాధితులను తన సొంత వాహనంలో ఆసుపత్రులకు తరలించారు. వారికి కేవలం రవాణా సౌకర్యం కల్పించడమే కాకుండా, దగ్గరుండి ధైర్యం నూరిపోసి, మానసికంగా అండగా నిలిచారు. చావు అంచుల వరకు వెళ్లిన ఎందరికో ఆయన సేవలు పునర్జన్మనిచ్చాయని గ్రామస్థులు గుర్తుచేసుకుంటున్నారు.

**విద్య, సామాజిక సేవలో ముందుండి**

లోలం మురళి తన సేవను కేవలం ఆరోగ్యానికే పరిమితం చేయలేదు. గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా తన సొంత ఖర్చులతో ప్రైవేటు ఉపాధ్యాయులను నియమించారు. తన ఆర్థిక స్థాయికి మించి, సుమారు రూ.10,000 విలువైన దుస్తులను నిరుపేద విద్యార్థులకు అందించి తన ఉదారతను చాటుకున్నారు.

**గ్రామ రక్షణలో కీలక పాత్ర**

గ్రామంలోనూ, చుట్టుపక్కల దొంగతనాలు పెరిగిపోయి ప్రజలు భయాందోళనలకు గురవుతున్న సమయంలో, "నేనున్నానంటూ" గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. యువతను, గ్రామ పెద్దలను ఏకం చేసి సుమారు 50 రోజుల పాటు రాత్రి వేళల్లో గ్రామ వీధుల్లో గస్తీ కాయించారు. ఆయన నాయకత్వంలో గ్రామస్తులంతా ఏకమై గ్రామానికి రక్షణ కవచంగా నిలవడం విశేషం.

ప్రజల కష్టంలో నేనున్నానంటూ ముందుకొచ్చే ఇలాంటి నిస్వార్థ నాయకుడే తమకు కావాలని, ఆయన చేసిన సేవలకు రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని గ్రామ యువత, పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, అభివృద్ధి పథమే లక్ష్యంగా పనిచేసే లోలం మురళిని అష్ట ఎంపీటీసీగా గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుంది

## బీసీ సాధికారత సంఘం నేత పొలాస నరేందర్

**వేములవాడ,అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** బీసీలకు హక్కుగా,వాటాగా రావాల్సిన రిజర్వేషన్ల అడ్డుకై,సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ను తిరస్కరించడంతో ప్రభుత్వంకు,బీసీలకు,ఎన్నికల ఆశావాహులకు భారీ ఊరట లభించింది! బీసీల హక్కుల సాధనకై చేయు పోరాటంలో,దబీసీలు వారి హక్కులను, అధికారాలను, ఆత్మగౌరవాన్ని సాధిస్తారు హైకోర్టు తీర్పు అనుకూలంగా వస్తుందని ఆశిస్తున్నాం. ప్రభుత్వం అఖిలపక్షంతో,ఒక వైపు న్యాయపోరాటం, మరోవైపు ఢిల్లీలో రాజకీయపోరాటం చేస్తూనే రిజర్వేషన్ల అమలుకై పకడ్బందీగా ముందుకెళ్లాలి!. బీసీలు రాజకీయంగా ఎదుగుదల లేకుండా, అణచివేయాలనే కుట్రలతో కోర్టులను ఆశ్రయించి, రిజర్వేషన్ల అమలుకు,ఎన్నికల నిర్వహణకు అడ్డు పడడం సరైంది కాదు. ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఇంటింటా కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం ఉన్నట్లుగా తేలిన దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,గతంలో ఉన్న సుప్రీం కోర్టు విధించిన పరిమితిని పెంచి ప్రత్యేక జీవో 9 జారీ చేసి స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించగా,జీవో 9 ద్వార రిజర్వేషన్లను పెంచడం చట్టవిరుద్ధమైన నిర్ణయమని,జీవో 9 నీ రద్దు చేయాలని కోరుతూ,కొంతమంది బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టులో,సుప్రీం కోర్టులో కేసులు వేయడం జరిగిందని,సుప్రీం కోర్టులో నేడు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన కేసును పరిశీలించి,హైకోర్టులో ఇట్టి కేసు విచారణలో ఉన్నందున విచారణ కొనసాగించలేమని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు పిటిషన్ ను తిరస్కరించారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. సుప్రీం కోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ నేడు సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు తిరస్కరించడంతో ఇటు ప్రభుత్వం,అటు బీసీ వర్గాలు, ఎన్నికల్లో పోటీచేయు ఆశావాహులు ఊపిరి పిల్చుకున్నారని,ఈ నెల 8 న హైకోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన మరో కేసు విచారణలో ఉన్నదనీ,అట్టి కేసు బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు వచ్చేలా,ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రభుత్వంతో పాటుగా అఖిలపక్షం తీవ్రంగా కృషిచేయాలని,ప్రభుత్వం కోర్టుల ద్వార న్యాయపోరాటం ఒకవైపు,రాజకీయంగా అఖిలపక్షంతో ఢిల్లీలో



పోరాటం మరోవైపు కొనసాగించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హరిత

## ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం





**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన సోయా పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే రామారావు పటేల్





**ముధోల్,అక్టోబర్06(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ లో ఆదివారం కురిసిన అకాల వర్షానికి కల్లాల సోయా పంటను ఎమ్మెల్యే రామారావు పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేతికి వచ్చిన సోయపంట నష్టం జరగడం దురదృష్టకరమన్నారు. రైతులు దిగులు చెందకూడదని చెప్పారు. నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆదుకునేలా చూస్తానన్నారు.సోయా పంట విషయమై అసెంబ్లీలో ప్రసంగిస్తానని భరోస కల్పించారు. ప్రభుత్వం స్పందించి త్వరలోనే సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ సర్పంచ్,ఎంపిటిసి గంట శ్రీనివాస్,దేవోజీ భూమేష్, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సపటోల్ల పోతన్న,జీవన్, మోహన్ యాదవ్, బత్తినోళ్ల సాయి,బాలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్ దర్బార్ తో పాటు తదితరులున్నారు.

# బిరియాని హెూటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** సికింద్రాబాద్ చిలకలగూడలో పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో షాహి నవాబ్ కిచెన్ బిరియాని హెూటల్ నూతనంగా ప్రారంభించ బడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావు గౌడ్ హాజరై హెూటల్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి శేఖర్, రమేష్, లింగం, కృష్ణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామ స్వచ్ఛతకు సహకరించాలి

## ఈఓ అన్వర్ అలీ.







**ముధోల్: అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్.:** గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముధోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయా కాలనీలలో తిరుగుతూ పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో అభివృద్ధితో పాటు పచ్చని వాతావరణం ఏర్పాటు చేయడం తమ బాధ్యతగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామనారు. అంతే కాకుండా వ్యాపారస్తులు, ప్రజలు పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం నిషేధించాలని విన్నవించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోజు వారిగా ఆయా వీధుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడం,ఇంటింటికి వెళ్తూ చెత్తను సేకరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించడం వంటి పలు విధులను చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో జిల్లాస్థాయి బాక్సింగ్ జట్ల ఎంపిక

జోనల్ స్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక పూర్తి



**నిర్మల్ టౌన్ :అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్. :** నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడియం నందు జిల్లాస్థాయి బాక్సింగ్ (U-14 బాలురు & U-17 బాలురు, బాలికలు) జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది. ఎంపికైన ఈ క్రీడాకారులు త్వరలో జరగబోయే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ జోనల్ పోటీల ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టుకు క్రీడాకారుల తుది ఎంపిక జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎన్. సత్తయ్య (పీడీ), బాక్సింగ్ కోచ్ చందుల స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు, ఏ. రవీందర్ గౌడ్, ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ, నిర్మల్ తదితరులు పాల్గొన్నారు

# కలల సౌధం ఇందిరమ్మ ఇండ్ల రూపంలో అల్లుకుంది..

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**కథలాపూర్,అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** వేములవాడ నియోజకవర్గంలో రెండవ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం, గృహ ప్రవేశం జరిగింది. కలల సౌధం ఇందిరమ్మ ఇండ్ల రూపంలో అల్లుకుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.కథలాపూర్ మండలం సిరికొండ గొల్లపల్లి గ్రామంలో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుకు నూతన వస్త్రాలు అందజేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క పర్యటన





**రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికుల నేసిన చీరలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి తో కలసి పరిశీలించిన మంత్రి సీతక్క చీరలు నెచే విధానం దగ్గరుండి పరిశీలించి కార్మికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రివర్యులు సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వేములవాడ రెండవ బైపాస్ రోడ్ లో కొండచిలువ ప్రత్యక్షం

## గూమి గుడిన జనాలు

## సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు



**వేములవాడ, అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు ధోబి ఘాట్ ఆహా హెూటల్ ప్రక్కన సోమవారం సాయంత్రం కొండచిలువ ప్రత్యక్షమైంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మూలవాగు నుండి కొండచిలువ రోడ్డు వైపు వస్తుండగా స్థానికులు గుర్తించినట్లు తెలిపారు. కొండచిలువ కనబడడంతో రోడ్డున వెళ్లే ప్రజలు వాహనదారులు పెద్ద ఎత్తున గూమిగూడారు. సంఘటన స్థలానికి పట్టణ ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ సముద్రాల రాజు చేరుకొని సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపారు. పాములు పట్టే వ్యక్తిని పిలిపించి ఎట్టకేలకు భారీ కొండచిలువ ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

# బీజేపీ కార్యకర్తల ముఖ్య సమావేశం



**ముధోల్, 06 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలతో ముఖ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు కోరి పోతన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అధ్యక్షతనలో బైంసా పట్టణంలోని ఎస్ ఎస్ ఫ్యాక్టరీ లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం ఉంటుందన్నారు. దీంతో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# చిన్నగుడురు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

## =జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు





**మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు తెలంగాణ సేన అక్టోబర్ 6 :** మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రావుల రంగారెడ్డి జన్మదిన వేడుకలను కేకు కంటిగ్ చేసి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో సినియార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదాగాని నాగేష్, గంగరబోయిన శ్రీనివాస్ ,బత్తెం రమేష్,కంచనపెల్లి వెంకన్న, గడిపెల్లి జీవన్, అనిల్ , పిల్లి విరన్న,దసారి శ్రీనివాస్ జీనక శేఖర్,తథీరులు పాల్గొన్నారు

# రాజన్నను దర్శించుకున్న అంతర్జాతీయ హాకీ ప్లేయర్ యేండాల సౌందర్య




**వేములవాడ, అక్టోబర్ 6 (తెలంగాణ సేన) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధించిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం అంతర్జాతీయ హాకీ ప్లేయర్ యేండాల సౌందర్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారిణి సౌందర్య మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. రాజన్న దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామి వారి దర్శన భాగ్యం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# తల్లి జ్ఞాపకార్థం స్వచ్ఛంద సేవ సంస్థ పిల్లలకు పండ్ల పంపిణీ





**ముధోల్:అక్టోబర్ 06:తెలంగాణ సేన న్యూస్.** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తున్న రాందాస్ తన తల్లి దుర్పతిబాయి మొదటి తిథి జ్ఞాపకార్థం సోమవారం మండలంలోని తపస్వి స్వచ్ఛంద సేవ సంస్థ పిల్లలకు పండ్లను పంపిణీ చేసి వారి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి ఎంతో నిబద్ధతో తమను పెంచి ఈ స్థాయికి తేగలిగిందని కొనియాడారు.ప్రతి ఒక్కరు లక్ష్యంతో ముందుకెళ్లి తమ ఆశయాలను నెరవేర్చుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కలుగా నరికి మురికి కాల్వల్లో పడేసి.. పిన్నిని హత్యచేసిన అక్కకొడుకు



తన భార్య పుట్టింటికి వెళ్లడానికి పిన్ని కారణమని అనుమానంతో ఆమెను అతిదారుణంగా హత్యచేసిన సంఘటన విజయవాడలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడలోని భవానీపురం ఉర్మిళనగర్‌లో ఓ వృద్ధురాలు నివాసం ఉంటుంది. విజయవాడలో ఆలస్యంగా వెలుగులోకి.. తన భార్య పుట్టింటికి వెళ్లడానికి పిన్ని కారణమని అనుమానంతో ఆమెను అతిదారుణంగా హత్యచేసిన సంఘటన విజయవాడలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడలోని భవానీపురం ఉర్మిళనగర్‌లో ఓ వృద్ధురాలు నివాసం ఉంటుంది. తన నివాసానికి సమీపంలో ఆమె అక్క కొడుకు కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు.కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అతడి భార్య పుట్టింటికి వెళ్లింది. దీనికి తన పిన్ని కారణమని అనుమానంతో ఆమెపై పగ పెంచుకున్నాడు. దీంతో ఆమెను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్న నిందితుడు . ఈనెల 1న బండిపై ఎక్కించుకుని పదునైన ఆయుధంతో నరికి చంపాడు. అనంతరం ఆమె శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా చేసి వేర్వేరు ప్రాంతాల్లోని మురుగు కాల్వల్లో పడేసి.. అక్కడ నుంచి పారిపోయాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొడుకు కాదు..రాక్షసుడు!

**కత్తితో కన్నతల్లి గొంతుకోసి రాక్షానందం**

**కడప జిల్లా ప్రొద్దుటూరులో దారుణ ఘటన**



అడిగిన డబ్బులు ఇవ్వనందుకు కన్నతల్లిని ఓ కొడుకు అతిదారుణంగా గొంతుకోసి హత్యచేసిన దారుణ సంఘటన ఏపీలోని వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఉప్పలూరు లక్ష్మీదేవి, విజయభాస్కర్‌రెడ్డి దంపతులకు కుమారుడు యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఉన్నాడు. అడిగిన డబ్బులు ఇవ్వనందుకు కన్నతల్లిని ఓ కొడుకు అతిదారుణంగా గొంతుకోసి హత్యచేసిన దారుణ సంఘటన ఏపీలోని వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఉప్పలూరు లక్ష్మీదేవి, విజయభాస్కర్‌రెడ్డి దంపతులకు కుమారుడు యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఉన్నాడు. లక్ష్మీదేవి ఈశ్వర్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండేది. యశ్వంత్‌రెడ్డి మూడేండ్ల క్రితం చెన్నైలో బీటెక్ పూర్తిచేసి, ఉద్యోగాన్వేషణ కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. అవసరాల కోసం అప్పుడప్పుడు తన తల్లిని డబ్బులు అడిగి తీసుకునేవాడు.ఈక్రమంలో తనకు రూ.10 వేలు కావాలని యశ్వంత్‌రెడ్డి తన తల్లిని అడిగాడు. దీనికి ఆమె నిరాకరించడంతో కోపం పెంచుకున్న అతడు.. ఆదివారం హైదరాబాద్ నుంచి నేరుగా ప్రొద్దుటూరులోని తన ఇంటికి వెళ్లాడు. వచ్చీరాగానే తల్లితో గొడవకు దిగాడు. ఆమె గట్టిగా అరవడంతో పక్క గదిలో ఉన్న తండ్రి భాస్కర్‌రెడ్డి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా.. అతడిని లోపలికి నెట్టేసి గదికి గడియపెట్టాడు. ఆ తర్వాత కూరగాయల కత్తితో తల్లి గొంతు కోసి.. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న ఆమెను ఈడ్చుకుంటూ వెళ్లి బయటపడేశాడు. ఆపై ఇంట్లో దర్జాగా టీవీ చూస్తూ కూర్చున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అటవీ అధికారులపై భగ్గుమన్న ఆదివాసీలు



ఒక్కొక్కరిపై ఐదు కేసులా?కొత్తగా పెళ్లైన అమ్మాయిలు,గర్భిణులనూకూడా వదల రా?తాళ్లపేటలో అధికారుల తీరును నిరసిస్తూ ఆందోళన అటవీ అధికారు లు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారంటూ ఆదివాసీలు ఆందోళనకు దిగారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొత్తమామిడిపెల్లి జీపీ పరిధిలోని దమ్మన్నపేట గూ డేనికి చెందిన ఆదివాసీ నాయక్‌పోడ్ గిరిజనులు ఆదివారం తాళ్లపేట అటవీ రేంజ్ కా ర్యాలయం ఎదుట బైఠాయించారు. లింగాపూర్ బీట్‌లోని అటవీ భూముల్లో పోడు సాగు చేసుకుంటున్నామని, అటవీ అధికారులు అకారణంగా కేసులు పెడుతున్నారని వారు ఆందోళన వ్యక్తంచేశారు. కొత్తగా పెళ్లైన అమ్మాయిలు, గర్భిణులను సైతం వదలకుండా కేసులు నమోదు చసాగరిక, ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవో, సిబ్బందితో అక్కడికి చేరుకొని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## మిర్యాలగూడలో రెండు గంటలపాటు నిలిచిపోయిన ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్

హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైలు ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో సుమారు రెండు గంటల పాటు నిలిచిపోయింది.హౌరా నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ (12703) ఈ ఉదయం మిర్యాలగూడ వద్దకు చేరుకోగానే ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఉదయం 7:30 గంటల సమయంలో రైలును అక్కడే నిలిపివేశారు. ఊహించని ఈ పరిణామంతో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. మరమ్మతు బృందాలు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో, మరో ఇంజిన్‌ను ఘటనా స్థలానికి తెప్పించారు. పాత ఇంజిన్‌ను తొలగించి, కొత్త ఇంజిన్‌ను రైలుకు అనుసంధానం చేశారు. ఈ ప్రక్రియ పూర్తవడానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. అనంతరం ఉదయం 9:30 గంటలకు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ తిరిగి సికింద్రాబాద్‌కు తన ప్రయాణాన్ని కొనసాగించింది.

# వయస్సు పైబడ్డాక మీకు మీరుగా రిటర్మెంట్ ప్రకటించుకోండి..

వ్యాపారస్తులైన సరే, ఉద్యోగాలు నిర్వహించేవాళ్లయినా సరే పెరుగుతన్న వయస్సుకు విలువ ఇవ్వాలి, శరీరం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి, అప్పుడే ఒకరిమీద ఆధారపడకుండా జీవించే అవకాశం ఉంటుంది. కష్టపడేంతవరకు కష్టపడ్డారు, ఇక చాలు అరవై దాటిందా మీరు ఎలాంటి టెన్షన్స్ పెట్టుకోవద్దు.. ఎందుకంటే టెన్షన్స్ పెట్టుకుంటే సాధించే విషయాలు తర్వాత ముందు అర్యోగం పాడవుతుంది, లేనిపోని ఖర్చులు ఎదురవుతాయి, కుటుంబానికి భారం అయ్యే అవకాశం ఉంటుంది. ఎన్నో సాదించాలి అని కలలు కన్ని ఉంటారు,,, జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు సహకరించనప్పుడు మీరు చేసేది ఏమి లేదు.. ఉన్నంతలో సర్దుకుపోవడం, అత్యశాలకు లోనవకుండా ఉండడమే... కాలం అన్నిటికి సమాధానం ఇస్తుంది.. మీ తాతల కాలంలో ఉన్నటువంటి పరిస్థితులు మీ తల్లితండ్రుల కాలంలో లేవు.. మీ తండ్రుల కాలంలో ఉన్నటు వంటి పరిస్థితులు మీ కాలంలో లేవు.. మీ కాలంలో ఉన్న పరిస్థితులు మీ వారసులకు ఉండవు... మారుతూనే ఉంటాయి.. ఈ చిన్నా లాజిక్ అర్థం చేసుకుంటే మీరు ఎల్లప్పుడూ సంతృప్తిగా ఉంటారు.. ఎదుటివారికి ఉంది, నాకు కావాలి అనే ధోరణిని మార్చుకోండి.. ఎవ్వరికి ఎంత దొరకలో, ఎంత ఉండాలో అంతే ఉంటుంది.. సంతృప్తికి మించిన అమృతం మరొకటి లేదు.. అనే సత్యాన్ని గ్రహిస్తే మీరు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉంటారు.. ప్రభుత్వ ఉద్యోగులకైతే రిటర్మెంట్ అనే ఆప్షన్ ఉంటుంది.. వ్యాపారస్తులకు, ప్రైవేట్ ఉద్యోగాలు చేసేవారికి ఉండదు అందుకే మీకు అరవై దాటిందా మీకు మీరుగా రిటర్మెంట్ ప్రకటించుకోండి.. మీ బరువు బాధ్యతలు వచ్చే తరాలకు అప్పగించండి, వాళ్ళు ఎం చేస్తారో, ఎలా చూస్తారో అనే దిగులు అవసరం లేదు, ఉన్న కష్టాలు, బాధలు అన్నిటిని తీసేయండి.. మీకు మీరుగా బ్రతకండి...తర్వాత జీవితం ఆనందంగా గడిపేయొచ్చు. మీ స్వంత పనులు చేసుకుంటూ మీకు మీరుగా బ్రతకండి.. ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ బ్రకండి.. ఉద్యోగంలో ఉన్నప్పుడు, వ్యాపారం చేస్తున్నప్పుడు మీకు సమయం అనేది తెలియకుండా పోతుంది.. ఆ సమయంలోనే హడావుడిగా జీవితాన్ని గడిపేశారు.. ఇంకా మీ పనులు ప్రశాంతంగా నిదానంగా సాగించండి.. మరో ప్రపంచంలోకి అడుగువేయండి.. కుటుంబం కోసం, సమాజం కోసం కాకుండా మన కోసం మనం



జీవించే గొప్ప అవకాశం రిటైర్మెంట్. మనుమలు, మనుమరాళ్ళతో సరదాగా ఉండండి, వాళ్లలో ఉండే లోపాలను గ్రహించండి, వారికి మంచి నడవడికను అలవాటు చేయండి, బంధుమిత్రులతో కలివిడిగా ఉండండి, ఆర్థికపరమైన వాటి విషయాలలో దూరంగా ఉండండి, ఆర్థికపరమైన లావాదేవీలు, మంచి చెడు అన్ని విషయాలను భావితరాలకు అప్పగించేసేయండి, ఆర్థికలావాదేవీలు ఎదురైతే కొడుకులు, కోడళ్లను లేదా కూతుర్లకు, అల్లుండ్లను అడగండి అని చెప్పండి, కొన్ని విషయాలలో చూసి చూడనట్టు వదిలేయండి, మీ పెద్దరికాన్ని మరింత వన్నె తెచ్చినవాళ్లు అవుతారు, మీ మనస్సు లో అశాంతి చేరకుండా ఉంటుంది, ప్రతిరోజూను నూతంతంగా ఆహ్వానించండి, ఉదయాన్నే లేవండి. మీ బజార్లోనో, పార్కు లోనో అర్ధగంట వాకింగ్ చేయండి. యోగ చేసే అవకాశం ఉంటే చేయండి, పార్కులలో ఉచితంగా యోగ నేర్పిస్తుంటారు, అందులో చేరండి, ఎదురుపడ్డ వాళ్ళని నవ్వుతూ పలకరించండి. ఇంటికి వచ్చి గెడ్డం గీసుకోండి. జుట్టుంటే రంగు వేయండి. స్నానం చేసి ఇస్త్రీ బట్టలు వేసుకోండి. టిఫిన్ తిని ఇంట్లోంచి బైట పడండి. దగ్గర్లో పబ్లిక్ లైబ్రరి ఉంటే అది మూసేదాకా దినపత్రికలు చదవండి. దగ్గర్లో షాపింగ్ మాల్ ఉంటే, చేతులు వెనక్కి కట్టుకుని దుకాణాల బాహ్య సౌందర్యాన్ని చూస్తూ ఆస్వాదించండి. మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు కునుకు తీయండి. సాయంత్రం లేచి మొహం కడుక్కుని, టీ తాగి లైబ్రరీ చేరండి. ఇప్పుడు నచ్చిన పుస్తకాలు చదవండి. టీవీ లలో వచ్చే సినిమాలను చూడండి, సమావేశాలలో, సభలలో పాల్గొనండి, కొత్త విషయాలు తెలుస్తాయి, మీకు తెలిసిన విషయాలు తెలియజేసే అవకాశం ఉంటుంది. పార్కుకు వెళ్తే అక్కడ ఎందరో బెంచీలమీద, చెట్ల కింద, సిమెంట్ సోఫాల మీద కూర్చుని లోకాభి రామాయణం నడిపిస్తుంటారు. ఆ విషయం పట్ల మీకు అవగాహనా ఉంటే చర్చలో పాల్గొనండి. లేకపోతే చెవులు అప్పగించండి మీకు తెలియని విషయాలు తెలుస్తాయి. దగ్గరలో గుడి ఉంటే మరీ ప్రశస్తం. దైవ దర్శనం అవుతుంది. ప్రసాదం లభిస్తుంది. కాస్త తిని, కాస్త ఇంటికి తీసుకెళ్లండి, ఇంట్లో అనుకూల పవనాలు వీస్తాయి. అప్పుడప్పుడు మంచి ప్రవచనాలు కూడా ఆలకించవచ్చు. వెళ్లే దారిలోనో వచ్చే దారిలోనో అక్కడక్కడా పదిమంది గుమిగూడి ఉంటారు. దూరం నుండి విషయం తెలుసుకోండి. ఉద్యోగంలో ఉన్నపుడు, వ్యాపారంలో ఉన్నప్పుడు చూడని, చూడలేని ప్రపంచాన్ని నింపాదిగా చూడండి, ఆస్వాదించండి. పార్కులలో మొక్కలు నాటండి, వాటిని పరిరక్షించండి, మీరు పెంచే చెట్ల వలన పూలు, కాయలు, పండ్లు వస్తే అవి మీకు ఆనందాన్ని ఇస్తాయి, మరియు ఇతరులకు ఉపయోగపడుతాయి. వివిధ కార్యక్రమాల పట్ల అవగాహనా కలిగించండి, ఇంట్లో లేకుండా పోతే ఏమైనా అనుకుంటారేమో అని భయపడకండి. ఏమీ అనుకోరు. పైగా సంతోషిస్తారు. ఎందుకంటే ఇంట్లో ఉంటే మీకు సపర్యలు చేయాలిగా. ఇంట్లో ఉన్నపుడు అవసరాలన్నీ కూర్చున్న చోటికి రావాలనుకోకండి. శరీరానికి వ్యాయామం అవసరం,ఇంట్లో ఉన్నప్పుడు ప్రతి చిన్న విషయానికి ఎదుటివారి మీద ఆధారపడకండి, దాహం వేస్తే వెళ్లి తాగండి. నీరు ఒలికితే తుడవండి. కళ్ళజోడు కనపడక పోతే వెతుక్కోండి. ఏదైనా వస్తువు కావాలంటే వెళ్లి తెచ్చుకోండి. చేతనైతే, చేయనిస్తే, చిన్నపాటి ఇంటిపనులు చేయండి. పిల్లకాయలు ఉంటే, వింటే పురాణ కథలు, వీరుల గాధలు, దేశ చరిత్రను చెప్పండి. ఇకపోతే, ఖర్చుతో కూడుకున్న కాలయాపన అంటారా - పెండింగు పెట్టిన సొంత పనులు, ఇంటి పనులు, తీర్థ యాత్రలు, దేశ, విదేశీ యాత్రలు లాంటివి కోకొల్లలు. ఆకాశమే హద్దు. జీవితం చాలా అందమైంది. అంతకన్నా ఎంతో విలువైంది. బ్రతకడం కాదు, జీవించాలి. జీవిస్తూ బ్రతకాలి.... ఉన్నది ఒక్కే ఒక్క జిందగీ...

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ & ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్,**
**9393613555, 9493613555.**

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తిప్పర్తి మండల నాయకులతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో తిప్పర్తి మండల నాయకులతో ఆయన ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలవనున్న అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులుఎన్నో హామీలు ఇచ్చారని, తీరా గద్దెనెక్కాక విస్మరించారన్నారు. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ అధికారంలోకివచ్చాకఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందనికళ్యాణలక్ష్మి, షాదీము బారక్ పథకాలతో పాటు తులం బంగారం ,రైతుబంధు, యువతులకు స్కూటీలు అందించకుండా దగా చేసిందని గుర్తుచేశారు. రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూరియా కోసం రైతులు నిద్రాహారాలు మాని షాపుల ఎదుట పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడితే బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై చర్చించుకోవాలని, విజయానికి అవసరమైన గ్రామ స్థాయి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కటికం సత్తయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, కందుల లక్ష్మయ్య,పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి,తండు నర్సింహగౌడ్,లోడంగి గోవర్ధన్,నాగేశ్వరరావు ఉన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలిమాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఇందుగులలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్‌లో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను దగా చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన రెండు సంవత్సరాల్లోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేసిన కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఇంటికి చేరవేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలన్నారు. మూడు నియోజకవర్గాల పరిధిలో మండలం ఉన్నప్పటికీ మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి మండలాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ మొహిసిన్ అలీ, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెన్న శ్రవణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పోకల రాజు, ఇంద్రారెడ్డి, పగిళ్ల సైదులు, జెర్రిపోతుల రాములుగౌడ్, చింతరెడ్డి యాదగిరిరెడ్డి, సింగం శివ, గడ్డమీది సైదులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% దక్కేనా?

సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారించనున్నది. తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై దాఖలైన కీలక పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారించనున్నది. లక్షలాది బీసీ అభ్యర్థులు, ఓటర్ల భవిష్యత్తు సుప్రీంకోర్టు నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించనున్నారు. హైకోర్టులో ఇదే అంశంపై విచారణ పెండింగ్‌లో ఉన్నందున అక్కడ తేల్చుకొని రావాలని సుప్రీంకోర్టు చెప్తుందా? లేక ఇంకా ఏమైనా కీలక వ్యాఖ్యలు చేస్తుందా? అనే ఆసక్తి నెలకొన్నది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బట్టే హైకోర్టు నిర్ణయం ఉండవచ్చని కూడా న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున, సుప్రీంకోర్టు, హైకోర్టు నిర్ణయాలను బట్టే తదుపరి ప్రక్రియలు కొనసాగనున్నాయి. న్యాయస్థానాలు తీసుకోబోయే నిర్ణయాలను ముందుగానే అంచనా వేసిన ప్రభుత్వం అందుకు తగినట్టుగా మూడు ప్లాన్లు సిద్ధంచేసినట్టు తెలిసింది. వాటిని అమలుచేస్తామని అధికారవర్గాలకు చెప్తున్నదిహైకోర్టులో మొదటి గండంంవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 26న జీవో నంబర్ 9 జారీ చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. దీనిని సామాజిక న్యాయంగా వర్ణించింది. ఈ జీవో ఆధారంగా రిజర్వేషన్ల గెజిట్లను పంచాయతీరాజ్‌శాఖ విడుదల చేసింది. ఆ మేరకు తెలంగాణలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు) ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు దఫాల్లో, పంచాయతీ ఎన్నికలు మూడు దఫాల్లో మొత్తం ఐదు దశల్లో అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తికానున్నది. అయితే, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవోను సవాల్‌చేస్తూ మాధవరెడ్డి హైకోర్టు పిటిషన్ వేశారు. గత రిజర్వేషన్లు రద్దుచేయకుండా కొత్త రిజర్వేషన్లు కల్పిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, విచారణను 8వ తేదీకి వాయిదా వేయింది. ఇదిలా ఉండగానే సుప్రీంకోర్టులో వంగా గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారించనున్నట్టు ప్రకటించింది. సుప్రీంకోర్టులో రెండో గండంవంగా గోపాల్‌రెడ్డి పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారించనున్నది. గోపాల్‌రెడ్డి ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయని పిటిషన్‌లో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతర రిజర్వేషన్లు అన్నీ కలిపి కూడా 50 శాతం రిజర్వేషన్ దాటవద్దని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ప్రస్తావించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సీలింగ్‌ను ఎత్తివేస్తూ బీసీలకు



42 శాతం రిజర్వేషన్ కల్పించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఎస్సీలకు15 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ 42 శాతంతో కలుపుకుంటే మొత్తం రిజర్వేషన్లు 67 శాతం అవుతున్నదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో 9ను తక్షణమే రద్దుచేయాలని కోరారు. ఈ పిటిషన్‌లో మాధవరెడ్డి, తీన్మార్ మల్లన్న ఇద్దరు కూడా ఇంప్లీడ్ అయ్యారు.రిజర్వేషన్ గండం గెట్టేక్కేనా?ఇప్పటికే హైకోర్టులో అదే అంశంపై పిటిషన్ విచారణలో ఉన్నందున హైకోర్టులో తేల్చుకోండని, అక్కడ తేలకపోతే ఇక్కడికి రావాలని సుప్రీంకోర్టు చెప్తుందా? లేదా ఇంకా ఏమైనా కీలక వ్యాఖ్యలు చేస్తుందా? అనే అంశంపై బీసీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇంద్రా సాహ్నీతోపాటు అనేక తీర్పుల ప్రకారం 50 శాతం మించి రిజర్వేషన్‌లకు అనుమతి లేదు.. కాబట్టి, రిజర్వేషన్ల పెంపునకు సానుకూల తీర్పు వచ్చే అవకాశం తకువగా ఉందని న్యాయనిపుణుల అంచనా వేస్తున్నారు. న్యాయంగా అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందేనని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే సోషల్ మీడియాలో చ%దీజ42౦వతీఎవత్‌జీబర్‌ఱవ% హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతున్నది. కోర్టులో జీవో నిలవదని కాంగ్రెస్ సర్కారుకు తెలుసని, తీర్పు బీసీ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా వస్తే దీనికి కేంద్రాన్ని దోషిగా చిత్రీకరించి స్థానిక ఎన్నికల్లో లబ్ధిపొందాలని రెండు జాతీయ పార్టీలు పొలిటికల్ గేమ్‌గా ఆడుతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.ప్లాన్-ఏ,బీ, సీపై మల్లాగుల్లాలుబీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీవోపై ఓ వైపు సుప్రీంకోర్టులో, మరోవైపు హైకోర్టులో విచారణలు కొనసాగుతున్న తరుణంలో స్థానిక ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలి? అని అనే ప్లాన్లు రెడీ చేసుకున్నట్టుగా అధికారవర్గాలు చెప్తున్నాయి. ప్లాన్-ఏ ప్రకారం.. ప్రతికూలంగా తీర్పు వస్తే హైకోర్టును మరింత గడువు కోరి పాత రిజర్వేషన్ల ప్రకారం వారం పది రోజులు ఆలస్యంగా ఎన్నికలు నిర్వహించాలని ఆలోచిస్తున్నట్టు తెలిసింది. మళ్లీ షెడ్యూల్ ఇచ్చి, రిజర్వేషన్లు మార్చి ముందుకెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. ప్లాన్-బీ ప్రకారం.. 'అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులు ఆమోదించి రాష్ట్రపతి, గవర్నర్‌కు ఆమోదం కోసం బిల్లులు పంపించాం. వాళ్లు ఏ నిర్ణయం తీసుకోలేదు. ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.. కేంద్రంలోని బీజేపీ సర్కారు బీసీల వ్యతిరేకి.. అందుకే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ల ప్రకారం. బీసీలకు టికెట్లు ఇచ్చి ముందుకు వెళ్తాం..' అని కాంగ్రెస్ పెద్దలు చెప్పాలనే యోచనలో ఉన్నట్టు తెలిసింది. ప్లాన్-సీ.. చివరి అవకాశంగా రాజ్యాంగ సవరణకు కేంద్రంతో చర్చలు జరిపి, 50 శాతానికి మించి రిజర్వేషన్‌కు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా ముందుకు సాగాలని భావిస్తున్నట్టుగా సమాచారం. బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకొనే వరకు వేచిచూద్దామని కూడా యోచిస్తున్నట్టు తెలిసింది.ఢిల్లీకి పీసీసీ చీఫ్‌సహా మంత్రులుఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటు బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సీనియర్ న్యాయవాదులను కలిసి న్యాయపరమైన అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేలా ప్రభుత్వం పక్షాన బలమైన వాదనలు వినిపించాలని సూచనలు చేయనున్నారని తెలిసింది.

# మిగిలిపోయిన అన్నంతో చీజీ రైస్ బాల్స్ ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ చేస్తార



వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని వృథా చేయకుండా, రుచికరమైన చీజీ రైస్ బాల్స్‌గా మార్చే సులభమైన రెసిపీని తెలుసుకుందాం. ఈ వంటకం సాధారణ పదార్థాలతో తయారవుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన స్నాక్‌గా నిలుస్తుంది. ఏడు సులభమైన స్టెప్స్ తో ఈ రెసిపీ తయారు చేయడం ఎంతో సులభం. అంతేకాదు ఆహార వృథాను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెసిపీని తయారు చేయడానికి మొదటగా వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని సేకరించడం ముఖ్యం. ఇది సాదా అన్నం కావచ్చు లేదా కూరగాయలు కలిపిన అన్నం కావచ్చు. అన్నం కొంచెం పొడిగా ఉంటే, అది రైస్ బాల్స్ తయారీకి బాగా సరిపోతుంది. ఈ దశలో అన్నాన్ని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, దానిని చేతితో కొద్దిగా విరిచి మెత్తగా చేయాలి, తద్వారా ఇతర పదార్థాలతో కలపడం సులభమవుతుంది.

### రుచికరమైన పదార్థాలను జోడించడం

అన్నంలో రుచిని పెంచడానికి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, క్యారెట్, బీన్స్ లేదా ఇతర కూరగాయలను జోడించాలి. ఈ కూరగాయలు మిశ్రమానికి క్రంచీ టెక్స్చర్‌ను అందిస్తాయి. అలాగే, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి, మరియు గరం మసాలా వంటి సుగంధ ద్రవ్యాలు చల్లితే రుచి మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ దశలో అన్ని పదార్థాలను బాగా కలపడం ముఖ్యం, తద్వారా రుచి సమానంగా వ్యాపిస్తుంది.

### చీజ్‌తో రుచిని పెంచడం

ఈ రెసిపీకి ప్రత్యేక ఆకర్షణ చీజ్. మొజారెల్లా లేదా చెడ్డార్ చీజ్‌ను తురిమి అన్నం మిశ్రమంలో కలపాలి. చీజ్ రైస్ బాల్స్‌కు క్రీమీ టెక్స్చర్ మరియు రిచ్ రుచిని జోడిస్తుంది. చీజ్‌ను మిశ్రమంలో సమానంగా కలిపితే, బాల్స్ వేయించినప్పుడు లోపల మెత్తగా, బయట క్రిస్పీగా ఉంటాయి, ఇది స్నాక్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

### మిశ్రమాన్ని బాల్స్ చుట్టడం

మిశ్రమం సిద్ధమైన తర్వాత, దానిని చిన్న చిన్న బాల్స్ గా చుట్టడం తదుపరి దశ. చేతులను కొద్దిగా నీటితో తడిచేసుకుంటే మిశ్రమం అంటుకోకుండా సులభంగా బాల్స్ గా చుట్టవచ్చు. బాల్స్ గా చిన్నగా ఉండేలా చూసుకోవాలి, తద్వారా అవి సమానంగా వేగుతాయి మరియు సర్వ్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఈ దశలో మిశ్రమాన్ని గట్టిగా నొక్కి ఆకారం ఇవ్వడం ముఖ్యం.

### బ్రెడ్‌క్రంబ్స్‌తో కోటింగ్ చేయడం

రైస్ బాల్స్‌ను క్రిస్పీగా మార్చడానికి, వాటిని బ్రెడ్‌క్రంబ్స్‌తో కోట్ చేయాలి. ముందుగా, బాల్స్ గా కొట్టిన గుడ్డు లేదా కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో రోల్ చేయాలి. ఈ కోటింగ్ బంతులుగా గోల్డెన్ క్రస్ట్‌ను అందిస్తుంది మరియు వేయించినప్పుడు అదనపు క్రంచీనెస్‌ను జోడిస్తుంది.

### రైస్ బాల్స్‌ను వేయించడం

తయారుచేసిన రైస్ బాల్స్‌ను మీడియం వేడి నూనెలో లోతుగా వేయించాలి. నూనె చాలా వేడిగా ఉంటే బయట కాలిపోయే అవకాశం ఉంది, కాబట్టి వేడిని నియంత్రించడం ముఖ్యం. వీటిని జాగ్రత్తగా నూనెలో వేసి, అన్ని వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేయించాలి. వేగిన తర్వాత, వాటిని కాగితపు టవల్‌పై ఉంచి అదనపు నూనెను తొలగించాలి.

### సాస్‌తో సర్వ్ చేయడం

చీజీ రైస్ బాల్స్‌ను రుచికరమైన సాస్‌తో సర్వ్ చేయడం ఈ వంటకానికి అదనపు ఆకర్షణను జోడిస్తుంది. టమోటా కెచప్, మయోన్నైస్, లేదా స్పైసీ చట్నీ వంటి సాస్‌లు ఈ స్నాక్‌కు బాగా సరిపోతాయి. వేడిగా ఉన్న రైస్ బాల్స్‌ను సాస్‌తో ప్లేట్‌లో అందంగా అలంకరించి సాయంత్రం టీ సమయంలో లేదా పార్టీలలో సర్వ్ చేయవచ్చు, ఇది అందరినీ ఆకట్టుకుంటుంది.

# ఈ పండ్లు చిన్నగున్నా మీ చర్మాన్ని మాత్రం యవ్వనంగా ఉంచుతాయి



వేసవి కాలంలో చర్మం బాగా ప్రభావితమవుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల వల్ల చర్మం పొడిబారిపోయి మంట వస్తుంది. కానీ సరైన ఆహారం తీసుకుంటే చర్మాన్ని చల్లబరచుకోవచ్చు. వేసవిలో శరీరం హైడ్రేట్ గా ఉండటం చాలా అవసరం. అలాంటి తేమ ఉండే ఆహారాలు తీసుకుంటే చర్మం మెరిసిపోతుంది. ఎండకు తట్టుకోగల శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ వేసవిలో అత్యంత ముఖ్యమైన పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. ఇందులో విటమిన్-ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. వేసవిలో ఎక్కువ చెమట వస్తుంది. అప్పుడు ఈ పండు తినడం వల్ల శరీరంలోని నీరు తగ్గకుండా ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఉండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. టమాటోలో లైకోపీన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని ఎండ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. రోజూ టమాటోను ఆహారంలో భాగంగా తీసుకుంటే చర్మం మెరుస్తూ ఉంటుంది. బయట తిరిగే వారు దీన్ని తప్పకుండా తీసుకోవాలి. ఇది సహజమైన సన్ స్క్రీన్ లా పని చేస్తుంది. పెరుగు తినడం వల్ల కడుపు శుద్ధి అవుతుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ వల్ల గట్ కి మేలు కలుగుతుంది. ఇది శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది. కడుపు శుద్ధి అవడం వల్ల చర్మం మీద కూడా ప్రకాశం కనిపిస్తుంది. వేసవిలో రోజూ పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తగ్గిస్తాయి. చర్మాన్ని లోపల నుంచి రక్షిస్తాయి. ఇంకా ఈ పండ్ల వల్ల చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కొల్లాజెన్ పెరగడం వల్ల చర్మం గట్టిగా మెరుస్తూ ఉంటుంది. యవ్వనంగా కనిపించడానికి బెర్రీలు సహాయపడతాయి. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో సిలికా అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వేసవిలో చర్మం మంటగా అనిపించొచ్చు. అలాంటి సమయంలో దోసకాయ తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది శరీరానికి సహజ చల్లదనం ఇచ్చే ఆహారం. వేసవిలో సరైన ఆహారంతో పాటు శుద్ధమైన నీరు తాగడం కూడా అవసరం. ఎండలో ఎక్కువ సమయం గడపడం తగ్గించాలి. తేమ ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు తినాలి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బలంగా ఉంచుతాయి.

# అవిసె గింజలు రోజూ తింటే ఆ వ్యాధి నయమవుతుందా వైద్యులు ఏమంటున్నారు



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజల ఆరోగ్య ప్రయోజనాలను వాటిని ఆహారంలో ఎలా చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం.

### గుండె ఆరోగ్యానికి మేలు

అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టాలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.

### జీర్ణక్రియ బరువు నియంత్రణ

అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.

### క్యాన్సర్ నివారణలో సహాయం

అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### చర్మం జుట్టు ఆరోగ్యం

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి.

### ఎలా తీసుకోవాలి?

అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు

# అందగత్తెల ఆనందం కోసం అదిరిపోయే లుక్ కొత్తరూపు దిద్దుకున్న చారిత్రక నిర్మాణాలు



మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వాహ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిథ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు..

### వేసవిలో పూల్ మఖానాని ఇలా తింటే బోలెడన్నీ బెనిఫిట్స్..!

వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హోటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు.. సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

# మామిడి పండు తొక్కలో షాకింగ్ బెనిఫిట్స్ దీంతో ఏమేం చేయొచ్చో తెలిస్తే ఇంకెప్పుడూ పడేయరు



వేసవిలో దొరికే మ్యాజికల్ ఫ్రూట్ ఏది అంటే మామిడి పళ్లే అంటారు. రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా దీని వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మామిడి పండు తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, తొక్కతో కూడా కొన్ని రుచికరమైన రెసిపీలను తయారు చేయొచ్చు. దీని రుచి పండు రేంజ్ కు ఏమాత్రం తీసిపోదు. అవేంటో చూద్దాం.. మామిడి సీజన్‌లో మనం ఎక్కువగా పండు గుజ్జును ఆస్వాదిస్తాం, కానీ తొక్కలను విసిరేస్తాం. అయితే, ఈ మామిడి తొక్కలతో రుచికరమైన సృజనాత్మక వంటకాలను తయారు చేయడానికి ఏడు సులభమైన రెసిపీలను పరిచయం చేస్తుంది. చట్నీలు, జామ్‌లు, రిఫ్రెషింగ్ డ్రింక్స్ మరియు స్వీట్‌ల వరకు, ఈ రెసిపీలు వంటగదిలో సమయాన్ని ఆదా చేస్తూ కొత్త రుచులను అందిస్తాయి. ఈ వంటకాలు సాధారణ పదార్థాలతో తయారవుతాయి, ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఆహార వృథాను తగ్గిస్తాయి.

### మామిడి తొక్క చట్నీ

మామిడి తొక్కలతో స్పైసీ చట్నీ తయారు చేయడం ఒక అద్భుతమైన ఆలోచన. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, కొద్దిగా చక్కెరతో కలిపి వేడి నూనెలో వేయించితే రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. ఈ చట్నీ అన్నం, ఇడ్లీ, దోసెలతో సర్వింగ్ చేయడానికి అనువైనది మరియు తొక్కల్లోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### మామిడి తొక్క జామ్

మామిడి తొక్కలను ఉపయోగించి తీపి జామ్ తయారు చేయడం మరొక సులభమైన రెసిపీ. తొక్కలను బాగా కడిగి, మెత్తగా గ్రైండ్ చేసి, చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన అంటున ఉడికించాలి. ఈ జామ్ రొట్టె, చపాతీ లేదా టోస్ట్‌పై స్ప్రెడ్ చేసి ఆస్వాదించవచ్చు. ఇది తొక్కల్లోని విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లను సంరక్షిస్తూ రుచిని అందిస్తుంది.

### మామిడి తొక్క టీ

మామిడి తొక్కలతో రిఫ్రెషింగ్ టీ తయారు చేయడం ఆరోగ్యానికి మేలు చేసే ఆలోచన. తొక్కలను ఎండబెట్టి, మెత్తగా పొడి చేసి, వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. ఈ టీకి కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి సిప్ చేయవచ్చు. ఈ హెర్బల్ టీ శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### మామిడి తొక్క పచ్చడి

మామిడి తొక్కలతో సాంప్రదాయ పచ్చళ్లు తయారు చేయడం ఆహార ప్రియులకు అద్భుతమైన ఎంపిక. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు ఎండలో ఉంచితే రుచికరమైన అచార్ సిద్ధమవుతుంది. ఈ అచార్ భోజనానికి అదనపు రుచిని జోడిస్తుంది మరియు ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

### మామిడి తొక్క స్మూతీ

మామిడి తొక్కలతో ఆరోగ్యకరమైన స్మూతీ తయారు చేయడం సులభమైన రిఫ్రెషింగ్ రెసిపీ. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, మరియు ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.

### మామిడి తొక్క క్యాండీ

మామిడి తొక్కలతో తీపి క్యాండీ తయారు చేయడం పిల్లలు మరియు పెద్దలకు ఇష్టమైన ట్రీట్. తొక్కలను సన్నగా కట్ చేసి, చక్కెర సిరప్‌లో ఉడికించి, ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

# షుగర్ ఉన్నవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగితే ఏమౌతుందో తెలుసా



కొబ్బరి నీళ్లు శరీరానికి శక్తిని అందించే ప్రకృతిసిద్ధమైన డ్రింక్. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్స్, కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. వేసవి కాలంలో లేదా శ్రమ ఎక్కువగా చేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే శరీరానికి ఉత్సాహం లభిస్తుంది. అయితే మధుమేహం ఉన్నవారికి ఇది పూర్తిగా మంచిదా..? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజంగా ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి చక్కెర పదార్థాల ప్రభావం మీద శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఎందుకంటే కొబ్బరి నీళ్లు తాగిన కొద్దిసేపటికే రక్తంలో చక్కెర స్థాయి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. కొబ్బరి నీటిలో తక్కువ కేలరీలు ఉన్నా.. ఒక్క కప్పు అంటే సుమారుగా 240 మిల్లీలీటర్లలో 6 నుంచి 7 గ్రాముల వరకు సహజ చక్కెరలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా కాకుండా.. తక్కువ వేగంతో పెంచుతుంది. ఇదే కారణంగా కొబ్బరి నీటిని మితంగా తీసుకుంటే మధుమేహం ఉన్నవారికి పెద్ద హానీ కలగదు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత లేదా శరీరం నీటిని కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లను తీసుకుంటే అది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీనివల్ల హృదయ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన మూలకాలను తొలగించడంలో ఇది సహకరిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఉపయోగపడుతుంది. కానీ మధుమేహం ఉన్నవారు దీన్ని రోజూ అధిక పరిమాణంలో తీసుకుంటే మాత్రం రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే దీనిని నియంత్రిత పరిమాణంలో అవసరమైన సందర్భాల్లో మాత్రమే తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే.. అయితే మధుమేహం ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు ఆలోచించి, మితంగా, శరీర పరిస్థితులను గమనిస్తూ తీసుకుంటే మంచిది

# ఇవి మీ ఇంట్లో ఉంటే అదృష్టం మీ వెంటే ఇక తిరుగులేదు డబ్బే డబ్బు



ఇంట్లో చేపల్ని పెంచే అలవాటు చాలా మందిలో ఉంటుంది. ముఖ్యంగా అక్వేరియంలో రంగు రంగుల చేపలు ఉండటం చూడటానికి బాగుంటుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన చేపలు ఉంటే అదృష్టం కూడా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. డ్రాగన్ ఫిష్ ఇంట్లో పెంచితే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. వాస్తు ప్రకారం ఈ చేప సంపదను ఆకర్షిస్తుందని చెబుతారు. దాంతో పాటు ఇంట్లో శ్రేయస్సు పెరుగుతుంది. గోల్డ్ ఫిష్ ఉండటం వల్ల ఇంట్లో ప్రశాంతత వస్తుంది. అదృష్టం కూడా కలుగుతుంది. దీని వల్ల ధనసంపత్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రావు అని కూడా అంటున్నారు. బ్లాక్ మూర్ గోల్డ్ ఫిష్.. ఇది ఇంట్లో ఉన్నప్పుడు పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. చెడు దృష్టి ప్రభావం తగ్గుతుంది. ప్రశాంతతతో పాటు ఇంట్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. అదృష్టం కలగడం సహజమే అని అంటున్నారు. కోయ్ ఫిష్ ఇంట్లో పెంచితే అదృష్టం వస్తుందని నమ్మకం ఉంది. ఇది పాజిటివ్ శక్తిని తీసుకురాగలదు. ఈ చేప ధన లాభానికి తోడ్పడుతుంది. ఇల్లు ఆనందంగా మారుతుంది. ఫ్లవర్ హార్న్ ఫిష్.. ఈ చేపల్ని ఇంట్లో పెంచితే అదృష్టం చేకూరుతుంది. ఫెంగ్ షుయ్ లో కూడా ఈ చేపలను మంచి సంకేతంగా చెబుతారు. ఇది ఇంటికి శాంతిని తీసుకురాగలదు. మొల్లిస్ చేపలు.. నలుపు రంగు లేదా సిల్వర్ రంగులో ఉండే మొల్లిస్ చేపలు ఇంట్లో ఉన్నప్పుడు సానుకూల శక్తి చుట్టూ వ్యాపిస్తుంది. ఇంట్లో నిండుగా శుభ వాతావరణం ఏర్పడుతుంది. ఆర్థిక సమస్యలు తగ్గుతాయని చెబుతారు. ఏంజెల్ చేపలు ఇంట్లో ఉంటే మంచి అందం వస్తుంది. ఇంకా ప్రశాంతంగా అనిపిస్తుంది. అదృష్టం కూడా వస్తుందంటారు. వీటిని ఇంట్లో ఉంచితే వాతావరణం కూడా కూల్‌గా ఉంటుందట. బెట్టా ఫిష్ చాలా అందంగా కనిపిస్తాయి. ఈ చేప ధైర్యానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఇంట్లో ఉండటం వల్ల ధైర్యంగా ఉండే శక్తి పెరుగుతుంది. అదృష్టం కూడా వెంట పడుతుంది. సానుకూలత చుట్టూ ఏర్పడుతుంది. ఇలాంటి చేపలను ఇంట్లో పెంచితే మనసుకు శాంతి, డబ్బు లాభం, అదృష్టం కలుగుతాయని చాలా మంది నమ్ముతారు. కానీ వాటిని బాగా చూసుకోవాలి. వాటికి కావలసిన శుభ్రత, తిండి పెట్టాలి. అప్పుడే ఆ మంచి ఫలితాలు నిజంగా వస్తాయి.

# రాజీవ్ స్వగృహ టవర్ల సేల్



రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన టౌన్‌షిప్‌లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ.70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్‌షిప్‌లో రెండు టవర్లను, గాజుల రామారంలో ఒక టవర్‌ను బుధవారం లాటరీ ద్వారా అమ్మేశారు.రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన టౌన్‌షిప్‌లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ.70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్‌షిప్‌లో రెండు టవర్లను, గాజుల రామారంలో ఒక టవర్‌ను బుధవారం లాటరీ ద్వారా అమ్మేశారు. కాగా, చదరపు అడుగుకు పోచారంలో రూ.1,650, గాజుల రామారంలో రూ.1,995గా ధరల్ని నిర్ణయించారు.ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో ఉన్న ఓ టవర్‌ను ఎన్‌టీపీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు రూ.13.78 కోట్లకు, 122 ఫ్లాట్లున్న మరో టవర్‌ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టుకు రూ.30 కోట్లకు అమ్మేశారు. అలాగే గాజుల రామారంలోని 112 ఫ్లాట్లున్న టవర్‌ను ఎఫ్‌సీఐ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు రూ.26.33 కోట్లకు విక్రయించారు

# ఎకరా రూ.70 కోట్లు.. రూ.547 కోట్లకు 7.8 ఎకరాల్ని కొన్న గోద్రెజ్




హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై గోద్రెజ్ కన్నేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించగా, రూ.547 కోట్లకు సదరు సంస్థ కొన్నది మరి. ఎకరం రూ.70 కోట్లు పలకడం విశేషం. కేపీహెచ్‌బీ భూములకు భలే గిరాకీహైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై గోద్రెజ్ కన్నేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించగా, రూ.547 కోట్లకు సదరు సంస్థ కొన్నది మరి. ఎకరం రూ.70 కోట్లు పలకడం విశేషం. హౌజింగ్ బోర్డు బుధవారం చేపట్టిన వేలంలో గోద్రేజ్ ప్రాపర్టీస్‌తోపాటు అరబిందో రియల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోక బిల్డర్ వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు పోటీపడ్డాయి. ఈ క్రమంలోనే ఒక్కో ఎకరం రూ.70 కోట్లకు గోద్రెజ్ సంస్థ కొనుగోలు చేసింది.హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలున్నాయి. ఈ లావాదేవీతో త్వరలో గోద్రెజ్ ఆధ్వర్యంలోనూ మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ఇక్కడ రానున్నది. కాగా, ఈ భూముల వేలానికి హౌసింగ్ బోర్డు గత నెలలోనే నోటిఫికేషన్ ఇచ్చింది. ఎకరాకు రూ.40 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. దీంతో గోద్రెజ్ అత్యధిక ధరతో బిడ్ దాఖలు చేసినట్టు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతం తెలిపారు.

## ఆన్‌లైన్ గేమింగ్‌తో భారీ నష్టం.. యేటా 45 కోట్ల మంది రూ.20 వేల కోట్లు నష్టపోతున్నారు : ప్రభుత్వం అంచనా



ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌తో ప్రజలు భారీగా నష్టపోతున్నారు. ప్రతీయేటా 45 కోట్ల మంది భారతీయులు సుమారు రూ.20 వేల కోట్ల మేర నష్టపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్ సమాజానికి ఒక పెద్ద సమస్యగా తయారైందని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌తో ప్రజలు భారీగా నష్టపోతున్నారు. ప్రతీయేటా 45 కోట్ల మంది భారతీయులు సుమారు రూ.20 వేల కోట్ల మేర నష్టపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్ సమాజానికి ఒక పెద్ద సమస్యగా తయారైందని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక బిల్లును లోక్‌సభలో నరేంద్ర మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.ప్రస్తుత సమాజంలో ఆన్‌లైన్ గేమింగ్ మనీ ఒక పెద్ద సమస్యగా తయారైందని, ప్రతీ పార్లమెంట్ సభ్యుడు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పరిశ్రమ విభాగం నుంచి వచ్చే ఆదాయంలో మూడింట ఒకవంతు సంక్షేమానికి కేటాయిస్తున్నదన్నారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు ఎవరైనా అందిస్తే వారికి మూడేండ్ల వరకు జైలు శిక్ష లేదా కోటి రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చునని బిల్లు ప్రతిపాదించింది. అలాగే నిబంధనలను ఉల్లంఘించి ప్రకటలను ఇచ్చే వారికి రెండేండ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.50 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం కూడా ఈ నిబంధనల్లో ఉన్నది

## కలుపు నివారణకు గోద్రెజ్ 'ఆశితాకా'




గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ కొత్త గామార్కె ట్లోకి వెుుక్కజొన్నవంటకోసం కలుపునివారణమందు ఆశితాకానువిష్కరించింది.ఐఎస్కేజపాన్ భాగస్వామ్యంతో అభివృద్ధిచేసిన ఈ మందుతో దేశీయ మొక్కజొన్న రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య గడ్డి, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ కొత్తగా మార్కెట్లోకి మొక్కజొన్న పంట కోసం కలుపు నివారణ మందు ఆశితాకాను ఆవిష్కరించింది. ఐఎస్కే జపాన్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన ఈ మందుతో దేశీయ మొక్కజొన్న రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య గడ్డి, వెడల్పాటి ఆకులు గల కలుపును సమర్థవంతంగా నియంత్రించేందుకు ఈ వినూత్న ఉత్పత్తి ఉపయోగపడనున్నది.పంట ప్రారంభ దశలో కలుపు పెరిగిపోవడం వల్ల మొక్కజొన్న దిగుబడి గణనీయంగా ప్రభావం చూపనున్నది. ఈ నేపథ్యంలో 2-4 కలుపు ఆకుల దశలో ఎకరాకు 50 ఎంఎల్ ఆశితాకాను, 400 ఎంఎల్ సర్ఫెక్టెంట్ను వాడితే కలుపును పూర్తిగా నియంత్రించవచ్చునని కంపెనీ వర్గాలు వెల్లడించాయి

# వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో అందుబాటులోకి డయలర్ హబ్ ఫీచర్..!




ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువస్తూ యూజర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ఈ డయలర్ హబ్ ఫీచర్ సాయంతో కాంటాక్ట్ నంబర్ సేవ్ చేసుకునే వీలు కల్పిస్తున్నది. అలాగే ప్రత్యేకంగా చాట్ విండోను సైతం ఓపెన్ చేయాల్సి అవసరం ఉండదు. చాలామంది తమ పనులపై ఎవరికైనా వాట్సాప్ కాల్ చేయాలనుకున్నప్పుడు ప్రస్తుతం నంబర్ సేవ్ చేసుకొని మాట్లాడుతుంటారు.కొత్త వ్యక్తులకు ఎక్కువ ఫోన్లు చేయాల్సిన వచ్చిన సమయంలో ప్రతిసారీ కాంటాక్ట్ నంబర్‌ను సేవ్ చేయాల్సిన ఇబ్బంది ఉంది. అదే సమయంలో మొబైల్ కాంటాక్ట్ లిస్ట్ భారీగా పెరుగుతుంది. వాట్సాప్ తీసుకువస్తున్న కొత్త అప్‌డేట్‌తో మీరు ఇకపై ఎవరికైనా కాల్ చేయడానికి చాట్‌ను ఓపెన్ చేయాల్సిన అవసరం గానీ.. నంబర్‌ను సేవ్ చేయాల్సిన పని ఉండదు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్ల కోసం కొత్త కాల్ హబ్ అన్ని కాలింగ్ ఫీచర్స్‌ను ఒకే చోటుకు తీసుకువస్తున్నది వాట్సాప్. యూజర్లు ఇకపై వేర్వేరు స్క్రీన్‌లకు నావిగేట్ చేయకుండా కాల్స్‌ను చేయొచ్చు. కాల్ షెడ్యూల్ పెట్టొచ్చు. డయలర్‌ను ఉపయోగించవచ్చు. కొత్త కాల్స్ ట్యాబ్ ఇప్పుడు ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. ఇక్కడి నుంచే యూజర్లు నేరుగా కాల్ చేసుకోవచ్చు.కాల్స్‌ను కాల్‌లను షెడ్యూల్ చేయడంతో పాటు డయలర్ నుంచి నంబర్‌కి డయల్ చేయొచ్చు. ఈ మార్పు కాలింగ్‌ను వేగంగా, సులభతరంగా ఉండనున్నది. యూజర్లు మొదట కాల్స్ బటన్‌పై క్లిక్ చేయాల్సి. ఆ తర్వాత కుడివైపున పైన ప్లస్ గుర్తు కనిపిస్తుంది. ఇందులో న్యూ కాల్ లింక్, కాల్ ఏ నంబర్, న్యూ కాంటాక్ట్, షెడ్యూల్ కాల్స్ ఆప్షన్ కనిపిస్తాయి. ఇందులో ఇందులో కాల్ ఏ నంబర్‌పై క్లిక్ చేస్తే డయలర్ ఓపెన్ అవుతుంది. ఏ నంబర్‌కు అయితే ఫోన్ చేయాలనుకున్నారో ఆ నంబర్ నెంబర్‌ను ఎంటర్ చేసి కాల్ చేయవచ్చు. కాల్‌ను సైతం షెడ్యూల్ చేసుకునే వీలుంటుంది. కొత్త షెడ్యూలింగ్ ఫీచర్ ముందుగానే కాల్‌లను ప్లాన్ చేసుకోవడానికి, చాట్ ద్వారా వివరాలను పంచుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇక బిజినెస్ అకౌంట్స్ ఇప్పుడు వెరిఫికేషన్ బ్యాడ్జ్ అందుకుంటాయి. ఖాతా నిజమైనదా? కదా? అని యూజర్లు సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. ఈ ఫీచర్ మోసాల బారినపడకుండా కాపాడుతుంది. కొత్త కాల్ హబ్ ఫీచర్ కాలింగ్‌ను సులభతరం చేస్తుంది

# రష్యా స్పెషల్ డిస్కౌంట్.. ముడి చమురు కొనుగోళ్లను పెంచిన ప్రభుత్వ సంస్థలు..!

పెరిగిన డిస్కౌంట్స్ నేపథ్యంలో భారత ప్రభుత్వ సంస్థలు రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయడం మొదలుపెట్టాయి. భారత్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సెప్టెంబర్, అక్టోబర్ డెలివరీ కోసం కొనుగోళ్లను చేపట్టాయి. పెరిగిన డిస్కౌంట్స్ నేపథ్యంలో భారత ప్రభుత్వ సంస్థలు రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయడం మొదలుపెట్టాయి. భారత్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సెప్టెంబర్, అక్టోబర్ డెలివరీ కోసం కొనుగోళ్లను చేపట్టాయి. కొంతకాలంగా రష్యన్ చమురుపై తగ్గింపు గణనీయంగా తగ్గింది. దాంతో కొనుగోలును నిలిపివేశాయి. ప్రభుత్వ చమురు శుద్ధి కర్మాగాలను మళ్లీ రష్యన్ చమురు దిగుమతులను తిరిగి ప్రారంభించడంతో చైనాకు సరఫరా తగ్గే అవకాశాలున్నాయి. దేశీయ కంపెనీలు కొనుగోలు ఆపేసిన సందర్భంలో చైనా తన కొనుగోళ్లను పెంచింది.తక్కువ తగ్గింపులు, అమెరికా నుంచి ఆంక్షల నేపథ్యంలో దేశీయ రిఫైనరీలు జులైలో రష్యన్ ఆయిల్‌ను కొనుగోలు చేయడం తగ్గించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా రష్యన్ చమురును కొనుగోలు చేయడానికి బదులుగా ఆగస్టు 27 నుంచి భారతీయ వస్తువులపై అదనంగా 25 శాతం సుంకం విధిస్తామని బెదిరింపులకు దిగిన విషయం తెలిసిందే. యూరల్స్ ముడి చమురుపై తగ్గింపు బ్యారెల్‌కు మూడు డాలర్లకు పెరిగిందని అధికారులు తెలిపారు. ఇది చమురు రిఫైనరీలను ఆకర్షించింది. యూరల్స్ కాకుండా ఇండియన్ ఆయిల్ వరండే, సైబీరియన్ లైట్‌తో సహా ఇతర రష్యన్ ముడి చమురు గ్రేడ్‌లను సైతం కొనుగోలు చేసింది.

**14 సంవత్సరాల్లో తొలిసారి లాటిన్ అమెరికా నుంచి దిగుమతులు బంద్..**

భారత్ మొత్తం దిగుమతుల్లో ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎగుమతి చేసే దేశాలదేశాల వాటా జూలైలో ఐదు నెలల గరిష్ఠ స్థాయికి పెరిగింది. జనవరి-జూలైలో రష్యా చమురు దిగుమతులు 3.6శాతం తగ్గి రోజుకు 17.3 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. జూలైలో 2011 తర్వాత భారతదేశం మొదటిసారిగా లాటిన్ అమెరికా నుంచి చమురు ది సరఫరాదారుగా రష్యా కొనసాగింది. ఆ తర్వాత ఇరాక్, సౌదీ అరేబియా ఉన్నాయి. జూన్‌తో పోలిస్తే జూలైలో రిలయన్స్ కొనుగోళ్లను దాదాపు 19 శాతం తగ్గించడంతో భారత్.. రష్యన్ చమురు దిగుమతులు కూడా పాక్షికంగా తగ్గాయి. ప్రభుత్వ ఆయిల్ రిఫైనరీలు ఆగస్టు, సెప్టెంబర్‌లలో రష్యన్ చమురు స్థానంలో మధ్యప్రాచ్యం, యూఎస్ నుంచి ప్రత్యామ్నాయంగా సరఫరా చేసుకోవడం మొదలుపెట్టాయి. ఆర్థిక పరిస్థితిని బట్టి రష్యన్ చమురును కొనుగోలు చేస్తూనే ఉంటామని ఇండియన్ ఆయిల్ తెలిపింది. చైనా శుద్ధి కర్మాగారాలు అక్టోబర్, నవంబర్ డెలివరీ కోసం 15 కార్గో రష్యన్ చమురును కొనుగోలు చేశాయి.



**డిస్కౌంట్లు తగ్గడంతోనే..**

డిస్కౌంట్లలో తగ్గుదల కారణంగా జూలైలో చమురు కొనుగోళ్లు తగ్గాయి. డేటా ప్రకారం.. జూలైలో భారతదేశ రష్యన్ చమురు దిగుమతులు తగ్గాయి. ఎందుకంటే కొన్ని రైఫనరీలు తక్కువ డిస్కౌంట్ల కారణంగా కొనుగోళ్లను తగ్గించాయి. అంతే కాకుండా వర్షాలలో భారత్‌లో ఇంధన డిమాండ్ కూడా సాధారణంగా తగ్గుతుంది. అయితే, ఆగస్టులో రష్యా చమురు దిగుమతులు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు. ఎందుకంటే భారత ప్రభుత్వ యాజమాన్యంలోని ఆయిల్ రిఫైనరీలు తక్కువ డిస్కౌంట్ల కారణంగా యూరల్స్ ముడి చమురు కొనుగోలును నిలిపివేసాయి. జూలైలో భారతదేశం రోజుకు 1.5 మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. జూన్‌తో పోలిస్తే ఇది 24.5 శాతం తగ్గింది. జూలైలో భారత్ మొత్తం దిగుమతులకు (రోజుకు 4.44 మిలియన్ బ్యారెళ్లు) రష్యా వాటా 34 శాతం. ఈ కాలంలో భారతదేశ చమురు దిగుమతులు సెప్టెంబర్ 2023 తర్వాత అత్యల్పంగా నమోదయ్యాయి

# బీమాకు జీఎస్టీ ఊరట.. వ్యక్తిగత లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ప్రయోజనం

**ప్రీమియంలపై పన్ను ఎత్తివేతకు రాష్ట్రాలు ఓకే**

త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. తెలంగాణ, ఏపీ సహా 13 రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్న ఈ జీవోఎం బుధవారం ఇక్కడ సమావేశమైంది. ఈ సందర్భంగానే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ పడుతున్న విషయం తెలిసిందే. అయితే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెలలో జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు.

**పాలసీదారులే లాభపడాలి**

'ఈ ప్రతిపాదనకు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు మద్దతు పలికాయి. అయితే జీఎస్టీ మినహాయింపు ప్రయోజనం.. కంపెనీలకుగాక, కస్టమర్లకే అందాలని, అందుకోసం ఓ యంత్రాంగాన్ని తేవాలని కోరాయి' అని జీవోఎంలో సభ్యత్వం ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయితే జీఎస్టీ కౌన్సిల్ ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటుందని




ఆయన చెప్పారు. కాగా, వ్యక్తిగత బీమా పాలసీలకు జీఎస్టీ మినహాయింపుతో ఏటా దాదాపు రూ.9,700 కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.8,262.94 కోట్ల జీఎస్టీని వసూలు చేశాయి. అలాగే హెల్త్ రీఇన్సూరెన్స్ ప్రీమియంలపై రూ.1,484.36 కోట్లు వసూలు చేశాయి. ఇక జీఎస్టీ మండలికి జీవోఎం తమ నివేదికను ఈ ఏడాది అక్టోబర్ ఆఖరుకల్లా అందించాల్సి ఉన్నది. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనల్నీ ఈ నివేదికలో పొందుపర్చినట్టు సామ్రాట్ చౌధరి తెలిపారు. ఇదిలావుంటే పంద్రాగస్టు రోజున కేంద్రం ప్రకటించిన తర్వాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగానే ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ ఎత్తివేత ప్రతిపాదన అని చెప్తున్నారు. ఇప్పటికే జీఎస్టీ స్లాబులను 4 నుంచి 2కు తగ్గించాలని కేంద్రం ప్రతిపాదించిన సంగతి విదితమే. ప్రస్తుతమున్న 5, 12, 18, 28 శాతం స్లాబుల్లో 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులను 5 శాతం స్లాబులోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులను 18 శాతం స్లాబులోకి మార్చి ఆయా (12, 28) స్లాబులను తొలగించాలని చూస్తున్నారు. మిగిలేవి 5 శాతం, 18 శాతం స్లాబులే. మెరిట్, స్టాండర్డ్ ఆధారంగా వస్తూత్పత్తులను వర్గీకరించబోతున్నారు. పొగాకు ఉత్పత్తులు, లగ్జరీ కార్లు, బైకులు తదితరాలపై 40 శాతం జీఎస్టీ ఉంటుంది. వీటన్నిటిపై చర్చించేందుకే తాజా జీవోఎం భేటీ జరిగింది.

**నష్టపరిహార సెస్సుపై..**

జీఎస్టీ విధానంలో తమ ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న సంస్కరణల్ని జీవోఎంకు ఆర్థిక మంత్రి నిర్మల తాజా సమావేశంలో వివరించారు. ఈ అంశంపై రాష్ట్రాలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఇదిలావుంటే నష్టపరిహార సెస్సుపైనా జీవోఎం ప్రధానంగా దృష్టి పెట్టింది. కేంద్ర, రాష్ట్రాల పన్నులను కలిపి 2017 జూలై 1న దేశవ్యాప్తంగా జీఎస్టీని అమల్లోకి తెచ్చినది తెలిసిందే. అయితే జీఎస్టీతో రాష్ట్రాలకు వాటిల్లుతున్న రెవిన్యూ నష్టాల భర్తీకి నష్టపరిహార సెస్సును విధించారు. తొలుత ఐదేండ్లనుకున్నా కరోనాతో మారిన పరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్చి 31దాకా పొడిగించారు. కరోనాతో జీఎస్టీ ఆదాయం పడిపోయిందని, అయినప్పటికీ రాష్ట్రాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నందున.. అప్పులు చేసి కడుతున్నామని, వాటిని తీర్చేందుకే నష్టపరిహార సెస్సు అమలును పెంచామని మోదీ సర్కారు చెప్తున్నది. ఈ నేపథ్యంలో గడువు దాటిన తర్వాత సెస్సు సంగతి ఏంటన్నదానిపై ఈ మేరకు ఏర్పాటైన జీవోఎం చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే మరో రెండేండ్లు పొడిగించవచ్చన్న అంచనాలున్నాయి. కానీ రికార్డు స్థాయిలో నెలవారీ జీఎస్టీ వసూళ్లు నమోదవుతున్న దృష్ట్యా ఈ ఊహాగానాలకు ప్రాధాన్యత ఏర్పడుతున్నదిప్పుడు

# బేసిక్ ఐఫోన్ 18 మోడల్ వచ్చే ఏడాది రిలీజ్ కావడం లేదు.. ఎందుకంటే



ఐఫోన్ 18 బేసిక మోడల్‌ను వచ్చే ఏడాది రిలీజ్ చేయడం లేదు. దీనికి సంబంధించిన ఓ రిపోర్టు రిలీజైంది. ఈ విషయాన్ని తమ భాగస్వామ్య కంపెనీలకు యాపిల్ సంస్థ పేర్కొన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది కేవలం హయ్యర్ ఎండ్ మోడళ్లను మాత్రమే రిలీజ్ చేయనున్నారు. న్యూఢిల్లీ: యాపిల్ సంస్థ ప్రతి ఏడాది ఐఫోన్ మోడళ్లను రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వచ్చే ఏడాది ఐఫోన్ 1మోడల్‌ను రిలీజ్ చేయడం లేదని తెలిసింది. ఐఫోన్ 18 బేసిక్ వర్షన్ ఐఫోన్‌ను 2027లో రిలీజ్ చేయనున్నట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. సెప్టెంబర్ 2026లో ఐఫోన్ 18 బేసిక్ మోడల్ రిలీజ్ కావడం లేదని యాపిల్ కంపెనీ తన భాగస్వామ్య కంపెనీలకు చెప్పింది. వచ్చే ఏడాది హయ్యర్ ఎండ్ మోడల్స్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. స్టాండర్డ్ ఐఫోన్ 18, ఎంట్రీ లెవల్ ఐఫోన్ 18ఈ మోడల్స్ మాత్రం 2027 తొలి ఎయిర్, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రోమ్యాక్స్ రిలీజ్ అవుతాయి. కేవలం ప్రీమియం మోడళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే బేస్, ఎంట్రీ లెవల్ వర్షన్స్ మాత్రం మరో ఆరు నెలల తర్వాత రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఫోల్డబుల్ ఐఫోన్, ఐఫోన్ 18 ప్రో మోడల్స్ వచ్చే ఏడాది రెండో భాగంలో రిలీజ్ కానున్నట్లు టెక్ విశ్లేషకుడు మింగ్ చి కూవో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక స్టాండర్డ్ ఐఫోన్ 18, ఐఫోన్ 18ఈ మోడళ్లు మాత్రం 2027లో రిలీజ్ అవుతాయన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

మంగళవారం 07 - 10 - 2025




# నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' టీజర్ వచ్చేది అప్పుడే.!

యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 11.57 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# ఓటీటీలోకి 'త్రిబాణధారి బార్బరిక్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




నటులు సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్.సింహ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. ఈ సినిమాకు మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించగా.. సత్యం రాజేశ్, సాంచీ రాయ్, వీటీవీ గణేశ్, క్రాంతి కిరణ్, మేఘన తదితరులు కీలక పాత్రల్లో నటించారు. విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించగా ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం అందించింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశను పరిచింది. మరోవైపు ఈ సినిమా డిజాస్టార్ అవ్వడం వలన మనస్థాపం చెందిన దర్శకుడు భావోద్వేగానికి గురవ్వడంతో పాటు తన కష్టానికి తగిన ఫలితం దక్కలేదని మీడియా ముందే చెప్పుతో కొట్టుకున్నారు. దీంతో ఈ మూవీ గురించి వైరల్ అయింది. అయితే వివాదాస్పదంగా మారిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సన్ నెక్స్ట్‌లో ఈ చిత్రం అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్యామ్ కుమార్ (సత్యరాజ్), పేరుగాంచిన మానసిక వైద్య నిపుణుడు. తన కొడుకు, కోడలు మరణించడంతో, మనవరాలు సుధ (మేఘన)ని అతను ప్రేమగా, జాగ్రత్తగా పెంచుకుంటున్నాడు. ఒక రోజు సుధ స్కూల్‌కు వెళ్లిన తర్వాత అదృశ్యమవుతుంది. దీంతో ఆందోళన చెందిన శ్యామ్ వెంటనే పోలీసులను సంప్రదిస్తాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తారు. అయితే, ఆ తర్వాత ఏం జరిగింది? సుధ అదృశ్యానికి గల కారణం ఏమిటి? ఈ ఊరిలోని రహస్యమైన వ్యక్తి రామ్ (వశిష్ఠ ఎన్. సింహా) లేదా కుఖ్యాత లేడీ డాన్ వాకిలి పద్మ (ఉదయభాను)కు ఈ ఘటనతో ఏదైనా సంబంధం ఉందా? వీరిద్దరూ డబ్బు కోసం చేస్తున్న రహస్య, అక్రమ వ్యవహారాలు ఏమిటి? సుధ మిస్సింగ్ కేసులో దాగిన నిజాలు ఏమిటి? శ్యామ్ తన మానసిక నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ కేసును ఛేదించగలిగాడా? లేక ఆ రహస్యం అలాగే మిగిలిపోయిందా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# తమిళ నటుడు సూరి, సుహాస్ సినిమా షూటింగ్‌లో ప్రమాదం.. సముద్రంలో పడవ బోల్తా..

ప్రముఖ తమిళ నటుడు సూరి మరియు తెలుగు నటుడు సుహాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'మండాడి' సినిమా షూటింగ్‌లో పెద్ద ప్రమాదం జరిగింది. తమిళనాడులోని రామనాథపురం జిల్లా, తొండి సముద్రతీర ప్రాంతంలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో సాంకేతిక నిపుణులు ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పడవలో ఉన్న ఇద్దరు వ్యక్తులు నీట మునిగిపోయారు. అలాగే, సుమారు కోటి రూపాయల విలువైన కెమెరాలు, ఇతర సాంకేతిక సామాగ్రి పూర్తిగా ధ్వంసమై, నీటిలో మునిగిపోయాయి. దీంతో యూనిట్ సభ్యులు వెంటనే అప్రమత్తమై నీట మునిగిన ఇద్దరిని కాపాడటంతో ప్రాణనష్టం తప్పింది. నటులు సూరి, సుహాస్ ఈ సమయంలో పడవలో లేకపోవడం వల్ల సురక్షితంగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ నిర్మాతగా, మాతిమారన్ పుగళేంధి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ద్విభాషా చిత్రంగా (తమిళం, తెలుగు) తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో సూరి హీరోగా నటిస్తుండగా.. సుహాస్ విలన్‌గా నటిస్తున్నాడు.



# జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అందం చూడతరమా..? ఫ్యాషన్ వీక్‌లో మెరుపులు



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ ఇండియావైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. లండన్ ఫ్యాషన్ వీక్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా మరో ఈవెంట్‌లో తళుక్కున మెరిసింది. ఈసారి పారిస్ ప్యాషన్ వీక్ 2025లో బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో సందడి చేసింది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వేలాడుతున్న హియర్ రింగ్స్‌తో చేతిలో హ్యాండ్ పర్స్ పట్టుకొని లైటింగ్స్ మధ్య హొయలు పోతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. బ్లాక్ డ్రెస్‌లో నక్షత్రంలా మెరిసిపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్ త్వరలో తెలుగులో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో ఫీ మేల్ సెంట్రిక్ సబ్జెక్టుతో ఓ సినిమా చేసేందుకు రెడీ అయిందని తెలుస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# డ్యూడ్ 'సింగారి చిన్నదాని' గురించి విన్నావా?




తమిళ డబ్బింగ్ చిత్రాల ద్వారా ప్రదీప్ రంగనాథన్ టాలీవుడ్‌కు దగ్గరయ్యాడు. ఈ క్రమంలోనే లవ్‌టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రాలతో మెప్పించాడు. అయితే, ఆయన తాజాగా డ్యూడ్ అనే కొత్త సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి మరో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రేమలు సినిమాతో గుర్తింపు పొందిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. సంగీతం సాయి అభ్యంకర్ అందిస్తున్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 17న ఈ చిత్రం విడుదల కానుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332